# సూర్య

సేవీ దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం । 4 । ఏప్రిల్ । 2025 । పేజీలు : 22




## శ్రీ భద్రకాళి అమ్మవారికి లక్ష కనకాంబరాలతో పుష్పార్చన



# తిండిలో తేడా వద్దనే
# సన్న బియ్యం పంపిణీ



## నిధులు సమకూర్చుకోవడానికే
# భూముల అమ్మకాలు

బిజెపి నేతలు అవగాహన లేని ప్రెస్ మీట్ లు

బిజెపి, బీఆర్ఎస్ దొందు దొందే

రాష్ట్రంలో గత 15 సంవత్సరాలుగా సంక్షేమ ఫలాలు అందుకోని ప్రజలు

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్, ఏప్రిల్ 3 ( మేజర్ న్యూస్); ప్రభుత్వ పథకాలను అమలు చేసుకోవడానికి భూములను అమ్మితే తప్పేంటని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రశ్నించారు. రాష్ట్రంలో గత 15 సంవత్సరాలుగా నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీలకు సంక్షేమ పథకాలు చేరకుండా చేశారని కడియం శ్రీహరి ఆరోపించారు. ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో సన్న బియ్యం పథకాన్ని గురువారం ప్రారంభించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హెచ్ సి యు భూముల అమ్మకాల సంబంధించిన విషయంపై మిగతా 2లో..



ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తీసుకోవాలి

దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి

ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే

మంత్రి సీతక్క

కన్నాయిగూడెం, ఏప్రిల్ 03( మేజర్ న్యూస్ సూర్య): నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని మిగతా 2లో..

## ప్రియుడి మోజులో పడి..
## భర్తను హత్య చేయించిన భార్య

-5 లక్షల సుపారీ తో హత్య

-భార్య, ప్రియుడి అరెస్ట్

- విలేకరుల సమావేశం లో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ






2 లో

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని

## రహదారులను అభివృద్ధి చేయాలి

భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

## రైతులు అప్రమత్తంగా ఉండాలి



4 లో

## నేడు పరకాలలో మెగా జాబ్ మేళా



7 లో

# తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ

మొదటి పేజీ తరువాయి..

రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గురువారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు, బుట్టాయిగూడెం, చింతగూడెం, చిట్యాల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,అదనపు కలెక్టర్ తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే




రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు. గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి



బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ రూపాయలను బ్యాంకులలో జమ చేశామని వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు.ఈ పథకాన్ని పేద



ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు .సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి హెచ్చరించారు. అనంతరం చింతగూడెం గ్రామలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

### ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ
### –కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలం ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీఓ అనిత, తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ గణేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యం. డి. అప్సర్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఎనుమాముల మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్



ఎనుమాముల, ఏప్రిల్ 0 3 ,మేజర్ న్యూస్ సూర్య: ఎనుమాముల మార్కెట్ యార్డ్ లోని మిరప మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సందర్శించి మిరప లావాదేవీలను పరిశీలించారు.ఈ సందర్భంగా మిరప సాగు విస్తీర్ణం, దిగుబడి , ధరల గురించి రైతులతో సంభాషించారు.మిరప నుశుభ్రపరచడం, ఎండబెట్టడం, గ్రేడింగ్ చేయడం వలన నాణ్యతను మెరుగుపరుస్తుందని మంచి ధరను పొందగలుగుతారని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితి మరియు ధరల ధోరణి గురించి వ్యాపారులతో మాట్లాడారు. హరే రామ, హరే కృష్ణ కింద మిరప యార్డ్ ప్రాంగణంలో రూ. 5 సబ్సిడీ భోజనం అందించే కేంద్రాన్ని సందర్శించారు. మార్కెట్ యార్డులో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు స్థలాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. వియిమెంట్ ఇంటిగ్రేషన్ ద్వారా అయ్యే కాంటాలని పరిశీలించారు. మార్కెట్ యార్డ్లో మొబైల్ టాయిలెట్లను అందించడానికి ప్రతిపాదనలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వరంగల్ డిఎంఓ సురేఖ, హార్టికల్చర్ అధికారి సంగీతలక్ష్మి, పిడి రేణుక, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిధులు సమకూర్చుకోవడానికే భూముల అమ్మకాలు

మొదటి పేజీ తరువాయి..

ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం బ్యాంకుల ద్వారా,రిజర్వ్ బ్యాంకు ద్వారా అనేకమైన అప్పులు చేసి కల్వకుంట్ల కుటుంబానికి ఆస్తులు చేకూర్చిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం సాగునీటి విషయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులన్నీ మళ్లించి కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. దేవాదులకు సంబంధించిన నీటిపై ప్రాజెక్టుపై ఎలాంటి దృష్టి సారించకపోవడంతో ఎగువ భూములకు సాగునీరు అందించ లేకపోయారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని బిజెపి నాయకులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టతను దెబ్బతీసే విధంగా మాట్లాడటం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. మీకు దమ్ముంటే కేంద్రంతో కొట్లాడి నిధులు తీసుకురావాలని అవగాహన లేమితో విలేకరులను కూర్చోబెట్టి ప్రెస్ మీట్ లో మాట్లాడటం కాదని ఆయన బిజెపి నాయకులను ఉద్దేశించి విమర్శించారు. రాష్ట్రంలో సొంత ఛానల్ యూట్యూబ్ ద్వారా బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అవమానపరిచే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2014 ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎంత నేటి ఆస్తులు ఎంత అనే విషయాన్ని ప్రజలంతా చర్చించు కుంటున్నారని, మీ సొంత ఆస్తులు కూడబెట్టుకోవడం తప్ప నిరుపేదలకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. గత 15 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టి, బీసీ, ఈ బీసీసీ, మైనార్టీలకు సంబంధించిన ఒక కార్పొరేషన్ కు ఇలాంటి నిధులు అందించలేక పోయారన్న విషయాన్ని బిఆర్ఎస్ నేతలు గుర్తించి మాట్లాడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు భూములను అమ్మి నిధులు సమకూర్చుకుంటే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. లక్షల కోట్ల అప్పులు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం భూములను తప్పు పట్టని నేతలు నేడు కాంగ్రెస్ అమ్మితే ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందుకోసమే 50 వేల కోట్ల నిధులు సమకూర్చుకోవాల్సిందని ఆయన అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం కోసం దాదాపు 22 వేల కోట్ల



రూపాయలు అవసరం ఉంటుందన్నారు. ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తే కుటుంబానికి ముగ్గురు అనుకున్నప్పటికీ 13500 కోట్ల భారం పడుతుందని తెలిపారు. దీంట్లో రాష్ట్ర ప్రభుత్వం మాట ఎనిమిది వేల కోట్లని కేంద్ర ప్రభుత్వం మాట 5500 కోట్లని తెలిపారు. ఈ విషయంపై అవగాహన లేని బీజేపీ నేతలు పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు మాత్రమే ఇస్తుందని ప్రజలను ప్రక్కదోవ పట్టించడానికి ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కు గ్యాస్ సిలిండర్ అందించి ప్రభుత్వం సబ్సిడీలు భరిస్తుందని వీటికి అన్నిటికి నిధులు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. హెచ్ సి యు భూముల అమ్మకం సమంజ సమే అని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకై నిధులను సమకూర్చు కుంటూ ప్రభుత్వం వెసులుబాటుతో ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తుంటే బిఆర్ఎస్ బిజెపిలో జీర్ణించుకోలేకనే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. విలేకరుల సమావేశంలో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, మాజీ ఎంపిటిసి రొండి రాజు, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్చంద్ర ప్రసాద్, సమన్వయ కమిటీ సభ్యుడు పాషా, మాజీ సర్పంచ్ కూనూరు రాజు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఏ.బి.కె.ఆర్ ఆర్థిక సహాయం



గీసుగొండ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఎలుకుర్తి హవేలీ లో ఇటీవల మృతిచెందిన నిమ్మకాయల శివ,రాయపురి ఎల్లయ్య,వనపర్తి చంద్రమౌళి కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.విషయం తెల్సుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి మృతుల కుటుంబాలకు కుటుంబానికి ఐదు వేల చొప్పున మూడు కుటుంబాలకు రూ.15వేలు పంపగా కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి,వీరగోని రాజ్ కుమార్,రడం భరత్ బాధిత కుటుంబాలకు అందచేశారు.ఈ కార్యక్రమంలో బొడిగె శోభన్ బాబు, గుడిపెల్లి ఇంద్రసేనారెడ్డి,శిరిశె శ్యామ్, బోయిని స్వామి,బోయిని శీను,కంచి కరుణాసాగర్,అయిలోని జేపాల్ రెడ్డి, గాదం నాగరాజు మంద అనిల్ కర్రె శంకర్ బోయిని రాజు,గాదం సాంబయ్య,గాదం బాలరాజు,కంచి భాస్కర్,కంచి సుదర్శన్, దేవేందర్,పుచ్చ రవి,సద్ది నారాయణ రెడ్డి, బండారి అశోక్,మర్రి అనిల్,మంద రవి, నాయిని రవి,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్



తాడ్వాయి మర్చి 03మేజర్ న్యూస్ సూర్య: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.గురువారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న,దాసరి శివ,తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,మండల నాయకులు బండారి చంద్రయ్య,కుర్రి పోశాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను అందించాలి

### సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### ఎంపిడిఓ,రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 3,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.





కార్యాలయం లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా ఆన్లైన్లో, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తు వివరాలను పరిశీలించారు. అనంతరం దంతాలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.అదేవిధంగా దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని బీరిశెట్టిగూడెం,జయ్యారంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. రేషన్ దుకాణం ద్వారా పంపిణీ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో మండల ప్రజా పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, పౌరసరఫరాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖోఖో పోటీలో తండ్రి కొడుకులు



గీసుగొండ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయస్థాయి ఖో ఖో పోటీలో గీసుగొండకు చెందిన తండ్రి కొడుకులు ఒకే వేదికపై పాల్గొననున్నారు.వివరాల్లోకి వెళితే...ఒరిస్సా రాష్ట్రంలోని పూరీలో

### న్యాయనిర్ణేతగా తండ్రి కోట రాంబాబు

### క్రీడాకారుడిగా కొడుకు కోట సృజన్

జరుగుతున్న 57వ జాతీయ స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు న్యాయ నిర్ణేతగా తండ్రి కోట రాంబాబు,తన కుమారుడు కోట సృజన్ క్రీడాకారుడిగా తెలంగాణ ఖోఖో జట్టుకు ఎంపికైనారు. ఈ పోటీలో యావత్ భారతదేశం నుండి అన్ని రాష్ట్రాల టీంలు,కేంద్ర పాలిత ప్రాంతాలు పాల్గొననున్నాయి.ఈ పోటీలు ఏప్రిల్ 4వ తేదీ వరకు వరకు పూరి జగన్నాథ స్టేడియంలో నిర్వహించానున్నారు.ఈ పోటీలకు వరంగల్ జిల్లా నర్సంపేటలోని ప్రభుత్వ పాఠశాల లో యస్ ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ గా విధులు నిర్వహిస్తున్న కోట రాంబాబు న్యాయ నిర్ణేతగా విధులు నిర్వహిస్తున్నాడు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ జాతీయస్థాయి ఖోఖో పోటీలో తనతో పాటు తన కుమారునికి అవకాశం కల్పించిన ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,తెలంగాణ ఖో ఖో సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జంగా రాఘవరెడ్డి,నాతి కృష్ణమూర్తి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్యాం ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన శ్రీను బాబు

మహాదేవపూర్ ఏప్రిల్ 3 ( మేజర్ న్యూస్ సూర్య):జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహదేవ్ పూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఎరవెల్లి విలాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీపాద స్మారక జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం ఫైనల్ కి చేరుకోగా హోరా హోరీగా





జరిగిన ఫైనల్ మ్యాచ్ ని తిలకించి అనంతరం గెలుపొందిన జట్లకి బహుమతులు అందించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు .ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని



మరియు ఆరోగ్యం తో జీవించవచ్చని తెలిపారు, విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాలలో కూడా రాణించాలని, క్రీడలలో రాణించి మన ప్రాంతానికి పేరు తెచ్చేలా తల్లి తండ్రులు పిల్లలని ప్రోత్సహించాలని కోరారు, గెలిచిన జట్లకు శుభాకాంక్షలు తెలిపి ఓడిన జట్లు ఆధైర్య పడకుండా ఓటమి గెలుపుకు తొలి మెట్టుగా భావించి ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట**

**మొగిలిచర్లలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి,**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి**

గీసుగొండ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య) పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ డా సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద వర్గాల కోసం ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం





పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి కుటుంబానికి ఆర్థికపరమైన లబ్ధి చేకూర్చాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఉద్యోగస్తులను గౌరవించుకోవాలని,ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని అన్నారు.పేద ప్రజల ఆకలి తీర్చడంతో పాటు ధనిక పేద తారతమ్య భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రజలు దొడ్డుబియ్యం తినేందుకు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,గీసుగొండ తహసిల్దార్ ఎండి. రియాజుద్దీన్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: దొడ్డి కొమురయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం, జిల్లాలోని హైదరాబాద్ రోడ్ లో గల కళ్లెం కమాన్ వద్ద వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. భూమి, భుక్తి కొరకు, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆధునిక సామాజిక పోరాటాలకు మార్గదర్శి అయ్యాడన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమురయ్య పాత్ర ఎనలేనిదని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి, కురుమ కుల సంఘం నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

నెక్కొండ ఏప్రిల్ 3: వాతావరణ పరిస్థితుల్లో మార్పులతో నెక్కొండ మండలంలో రెండు రోజులపాటు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరచుకోవడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని నెక్కొండ మండల వ్యవసాయ అధికారి నాగరాజు కోరారు. కోసిన మొక్కజొన్న మిర్చి పంట ఉత్పత్తులను ఆరుబయట ఆరపోసుకున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇళ్లలో భద్రపరచుకోవాలని బయట ఆరబోసినట్లయితే తార్పాలిని సీట్లు కప్పి వర్షానికి తడవకుండా చూసుకోవాలన్నారు.





## సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

దామెర, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో రేషన్ షాపును కలెక్టర్ గురువారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె.నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



తొర్రూర్,, ఏప్రిల్.03 మేజర్ న్యూస్ (సూర్య) : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అన్నారు. గురువారం చిన్న గూడూరు మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా ఆన్లైన్లో, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తు వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చిన్న గూడూరు, మండలాలలోని రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీని పరిశీలిం చారు. రేషన్ దుకాణం ద్వారా పంపిణీ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో మండల అధి కారులు , పౌరసరఫరాల సిబ్బంది పాల్గొన్నారు.



# యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగించుకోవాలి




### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గడువులోగా పూర్తిచేయాలి

### ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీని వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రఘునాథ్ పల్లి, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. గురువారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగు పరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్ లో జ్టిఇట//ౖజౌఛుురుఝటఛిజజజౌఠి.జీ లో దరఖాస్తు చేసుకొని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలో అందజేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియ, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీకి సంబంధించిన విషయాలను అడిగి తెలుసు కున్నారు. ధ్రువపత్రాల జారీలో వేగం పెంచాలని, త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాస్, తహసీల్దార్ మోసిన్ ముజ్జబా, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఏకవీర ఆలయ పునర్నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

### ఆలయంను సందర్శించిన జిల్లా కలెక్టర్,వరంగల్ మేయర్,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



గీసుకొండ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయుల కాలంనాటి ఏకవీర ఆలయ పునర్నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం గ్రేటర్ వరంగల్ 15 డివిజన్ మొగిలిచర్ల గ్రామ పరిధిలోని కాకతీయ కాలం నాటి ఏకవీర ఎల్లమ్మ ఆలయంను మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.అనంతరం దేవాలయం పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవుల ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ పునర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని,కాంగ్రెస్ ప్రభుత్వం వైదేశాల చారిత్రక ప్రదేశాలను కాపాడుతు, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో గీసుకొండ తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,ఆర్.ఐ సాంబయ్య,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా పాల్గొని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ, ఇతర





అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి బి. నరసింహస్వామి, మైనారిటీ, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారులు బి.శ్రీనివాస రావు, శ్రీనివాస్, బి.సి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి గురువారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి ( ఏప్రిల్ 3 ) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజ స్థంభ, హోమం కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడ్లకొండ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణాన్ని పూర్తి చేయడం సంతోషకరము అన్నారు. పిఎసిఎస్ ఛైర్మెన్ యం. మనోజ్ గౌడ్  మాజీ వైస్ ఎంపీపీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు  చిన్న పాక శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు దుర్గ రావు  వేల్పుల శ్రీనివాస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.10వేల విరాళం



గీసుగొండ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని చారిత్రక సుప్రసిద్దమైన గీసుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట కింద నూతనంగా నిర్మించతల పెట్టిన కళ్యాణ మండపం నిర్మాణానికి వరంగల్ నగరం ఉర్సు ప్రాంతానికి చెందిన గూడూరు రాజమణి -రామానుజం దంపతులు దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబారెడ్డి కి రూ.10,116 విరాళం అందజేశారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గుట్ట కింద కళ్యాణమండపం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



రఘునాథపల్లి ఎప్రిల్ 03 మేజర్ న్యూస్ సూర్య:-మండల కేంద్రంలోని కురుమ భవన్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా నాయకుడు పేర్ని రవి కురుమ మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపి నిజాం నిరంకుశ తూటాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలంగాణలో బానిసత్వాన్ని నిర్మూలించాలని గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరిచినటువంటి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని ఆయన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా నాయకులు గొరిగె రవి కురుమ, మాల్ల యాకయ్య , పేర్ని వీరస్వామి, మరాటి జంపయ్య, దేవర మహేందర్, పేర్ని వెంకటేష్ ,పేర్ని అనిల్ ,దేవర కుమార్ ,కొలుపుల రాజు, పేర్ని శ్రీశైలం యాదగిరి ,నర్సయ్య, పేర్ని వీరయ్య, దేవర సత్తయ్య కురుమ సంఘం పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# రామాలయంలో పసుపు దంచుడు కార్యక్రమం

### ఊరేగింపుగా గోటితలంబ్రాలు తరలింపు

### ఆలయంలో భక్తుల సందడి

ఏటూరునాగారం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం పసుపు దంచుడు కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు, మహిళా భక్తులు నిర్వహించారు. ఈనెల 6వ తేదీన శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఈ పసుపు దంచుడు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ తెలిపారు. ముత్తైదులంతా కలిసి పసుపుకొమ్ములను దంచి పసుపు తయారు చేసి పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం మహిళలు పసుపుల కార్యక్రమాన్ని నిర్వహించి ఒకరికొకరు చల్లుకున్నారు. అదేవిధంగా మహిళలకు ఆలయ నిర్వాహకులు వాయినాలను అందజేశారు. దీంతో ఆలయం సందడిగా మారింది.  పుసుపు కొమ్ములను దంచుతున్న మహిళలు  పసుపును ఒకరిపై ఒకరు చల్లుకొని వేడుకలు జరుపుకుంటున్న మహిళా భక్తులు భద్రాచలం నుంచి తలంబ్రాలు భద్రాచలంలోని సీతారాచంద్రస్వామి దేవస్థానం నుంచి





గోటితో ఒలిచి ప్రత్యేకంగా పూజలు చేసిన  గోటితలంబ్రాలను ఊరేగింపుగా మండల కేంద్రంలోని రామాలయానికి భక్తులు, ఆలయ నిర్వాహకులు గురువారం సాయంత్రం  తీసుకువచ్చారు. గోటి తలంబ్రాలకు ప్రత్యేక పూజలను అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్రావుశర్మ జరిపించారు. అనంతరం ముత్తైదులంతా కలిసి గోటితలంబ్రాలతోపాటు సీతారాముల కల్యాణం కోసం మరికొన్ని తలంబ్రాలను కలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపులో మహిళలు కోలాటం వేస్తూ నత్యాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్, దీనబాంధువస్వామి, కత్తెర శ్రీనివాస్, వేణుగోపాల్ లాహోటి, పోగుల లక్ష్మీనారాయణ, చెన్న రాంబాబు, గడ్డం వినయ్, చిత్తుబొత్తుల సదానందం, ఎగ్గడి జగదీష్, తాడూరి రఘు, శశి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి మోజులో పడి..

# భర్తను హత్య చేయించిన భార్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ (సూర్య): మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి. క్షణిక సుఖం మోజులో, వివాహేతర సంబంధాల కోసం అయిన వారిని కట్టుకున్న వారిని కడతేరుస్తున్నారు. ప్రియుడి మోజులో పడిన భార్య.. భర్తను హత్య చేయించింది. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోరింగ్ తండా సమీపంలో ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడాని అట్టి విషయంలో ఫిర్యాదు రాగా గుర్తు తెలియని వ్యక్తులు పార్థసారథి అనే వ్యక్తిని హతమార్చారని  అనే ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా విచారణ సమయంలో పార్థసారథి యొక్క భార్య అయిన తాటి స్వప్నకు మరియు గవర్నమెంట్ టీచర్ అయిన వెంకట విద్యాసాగర్ అనే వ్యక్తికి పరిచమై అక్రమ సంబంధం కొనసాగుతుండంతో  పెద్ద మనుషుల సమక్షంలో దానిని సాల్వ్ చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ వారిద్దరూ ఆ సంబంధాన్ని కొనసాగిస్తూ ఉండడంతో  భార్యాభర్తలకు చాలాసార్లు గొడవలు జరిగాయి. వారిని హెచ్చరించిన కూడా వినలేదని వారే పార్థసారథి ని హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసి పోలీస్ లకు పిర్యాదు చేయడం తో  దానిలో భాగంగా గురువారం స్వప్నను మరియు సాగర్ ను విచారించగా వారు హత్య  నేరాన్ని ఒప్పుకు న్నారు. ఆ నేరం లో భాగంగా, ఈ విషయంలో ఇద్దరినీ విచారించగా వారి ద్దరూ చాలా సంవత్సరాల నుండి వారి యొక్క సంబంధాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్యలో స్వప్న భర్త అయినా మృతుడు మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి లో గవర్నమెంట్ ఉద్యోగం చేస్తుండగా అస్తమానం మృతుడు భార్యను అనుమానిస్తూ వీడియో కాల్స్ లో ఇబ్బంది పెడుతుండగా తనని అడ్డుతప్పించాలని ఉద్దేశంతో స్వప్న మరియు సాగర్ లు వినయ్ కుమార్, శివశంకర్ మరియు వంశీ ల సహాయంతో పార్థసారథిని హత్య చేయుటకు ఐదు లక్షల రూపాయలు సుపారిగా ఇచ్చుటకు ఒప్పుకున్నారు. దానిలో భాగంగా సాగర్ ఉగాది సెలవులకు మార్చి 28వ తేదీన కొత్తగూడెం వచ్చి అక్కడ నుండి మరల మార్చి 31వ తేదీన తిరిగి డ్యూటీ జాయిన్ అవ్వడం కోసం దంతాలపల్లి వెళుతుండగా,ఈ విషయమును పార్థసారథి భార్య అయిన స్వప్న, సాగర్ కు ఫోన్ ద్వారా తెలపడం తో  సాగర్ ఒక ఇనోవా క్రిస్ట బండిని మరియు కొంత సొమ్మును ఇచ్చి హత్య చేయుటకు పంపినారు. వారు వచ్చి మహబూబాబాద్ దాటిన తర్వాత బోరింగ్ తండా సమీపంలో హత్య చేసి పరార య్యారు అని విదారణలో తెలిందని ఎస్పీ తెలిపారు. తాటి స్వప్న మరియు వెంకట విద్యాసాగర్ ను అరెస్ట్ చేసి నట్లు తెలిపారు. మిగిలిన వారి కోసం పోలీస్ బృందాలు వెతుకుతున్నట్లు ఎస్పీ తెలిపారు. వేగంగా స్పందించి వారిని అరెస్ట్ చేసే విషయంలో చొరవ చూపినందుకు మహబూబాబాద్ డిఎస్పీ ఎన్. తిరుపతిరావు,మహబూబాబాద్ రూరల్ సిఐ పి.సర్వాయ్య, బయ్యారం సిఐ బి.రవికుమార్ గూడూర్ సిఐ సూర్యప్రకాష్, ఎస్ బి సిఐ చంద్రమౌళి, సీసీఎస్ సి ఐ హాతీరాం, మరియు మహబూబాబాద్ రూరల్ ఎస్సై,వి. దీపికా, గూడూర్ ఎస్సై బి.గిరిధర్ రెడ్డి, కేసముద్రం, బయ్యారం, కురవి ఎస్సై లను, ఐటీ కోర్ స్టాఫ్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ  అభినందించారు.

# దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి




## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జనగామ జిల్లాలో కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3 న జన్మించి 19 సంవత్సరాల లోనే అమరుడై తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడుగా, తొలి అమరవీరుడిగా పేరొందిన మహానీయుడని కొనియాడారు. మహనీయుని జీవిత చరిత్రను భవిషత్తు తరతరాలకు తెలియజేయడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. కుల సంఘాలకు నిరుద్యోగ యువతి యువకులకు రాష్ట్ర ప్రభుత్వం, రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిం దని, దరఖాస్తు చేసుకొనుటకు గడువు ఏప్రిల్ 14 వరకు పొడిగించినందున అర్హత కలిగిన నిరుద్యోగులు మాన్యువల్ గా కానీ ఆన్లైన్ లో మండల ఎంపిడిఓ ఆఫీస్ లో, వరంగల్ అర్బన్ పరిధిలో జి డబ్ల్యూ ఎం సి లో



దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి మాట్లాడారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, సంబంధిత శాఖ అధికారులు, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సన్న బియ్యం సంబరాలు

### ఆనందోత్సవాలతో పాలాభిషేకాలు చేస్తున్న ప్రజలు

### సన్నబియ్యం పంపిణి కార్యక్రమంతో అన్ని ప్రాంతాల్లో పండుగ వాతావరణం

### సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

నర్సంపేట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ మహ్మదపురం. మద్రిపల్లె గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి లకు పాలాభిషేకం చేసి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.రేషన్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబం ఈ అవకాశం ఉపయోగించుకోవాలి అని అన్నారు. ఈ



కార్యక్రమంలో దుగ్గొండి ఎమ్మార్వో మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి ,మండల అధ్యక్షులు ఏరెళ్ల బాబు,మార్కెట్ డైరెక్టర్ దంజ్య నాయక్ యూత్ నాయకులు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల పనితీరు ప్రశంసనీయం




నెక్కొండ ఏప్రిల్ 3: స్వచ్ఛంద సంస్థలు వ్యవసాయ, విద్యారంగాలలో తమ వంతు చేయూతను అందించడం ప్రశంసనీయమని నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట హై స్కూలులో గురువారం మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,మార్కర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని నిరుపేద విద్యార్థులకు తమ వంతుగా సహాయం అందించడానికి ' మైరాడ ' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డి నే టర్ శ్రీనివాస రావు, మండల కోఆర్డినేటర్ దాసు, ఫీల్ అసిస్టెంట్లు కరుణాకర్, అం జలి ,మౌనిక ఉపాధ్యాయులు గీత యాకయ్య భూలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.



# నేడు పరకాలలో మెగా జాబ్ మేళా

పరకాల, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ సూర్య: నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను శుక్రవారం పరకాల లోని లలిత కన్వెన్షన్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ మెగా జాబ్ మేళాకు 50 కి పైగా కంపెనీలు నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాకాశాలను కల్పించేందుకు వస్తున్నాయి. మెగా జాబ్ మేళా ద్వారా 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. జీరో టూ పీజీ వరకూ నిరుద్యోగ యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు. మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. పరకాల లలిత కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉదయం 10 గంటలకు మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలను కల్పించేందుకే మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల సంక్షేమం

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



తొర్రూరుఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య): పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం, హర్షించదగ్గ విషయమని నాయబ్ తహశీల్దార్, నరసయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పట్టణ కేంద్రంలోని రేషన్ షాపులలో డిప్యూటీ తహశీల్దార్ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన 6 గ్యారంటీలను నేరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డీలర్ల సంఘం డివిజన్ అధ్య క్షుడు కాంతాల సోమిరెడ్డి, తొర్రూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జీనుగ సురేందర్ రెడ్డి చిదిరాల రవి, దొంగరి రేవతి శంకర్, కిషన్ యాదవ్, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్, మనోహర్,జలగం వెంకన్న, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,రేషన్ డీలర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని

# రహదారులను అభివృద్ధి చేయాలి

### భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధితో పాటు వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి ఎంపీ డా.కడియం కావ్య వినతిపత్రం అందజేశారు. ఎన్ హెచ్-163 జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని నిడిగొండ, రఘునాథ్ పల్లి, చాగల్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో గ్రామస్తులు వివిధ అవసరాల నిమిత్తం రోడ్డు దాటుతుండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాదచారులకు ఉపయోగపడేలా ఆయా గ్రామల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందని వెల్లడించారు. వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జనగామ ఆర్ఓబి నుండి కరుణపురం వరకు అన్ని గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేశారని కానీ ఆ డ్రైనేజీలోని నీరు బయటకు వెళ్లకుండా గ్రామాల్లోకి వస్తుందని, డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని కోరారు. వరంగల్ - జనగాం ఎంట్రీ పాయింట్ వద్ద నాలుగు రోడ్లను కలిపే జంక్షన్ పాయింట్ ఉందని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ట్రాఫిక్ భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకుని జంక్షన్ పాయింట్ను అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్ హెచ్-163ని దాటే జనగామ సూర్యాపేట నేషనల్ హైవే ఆర్ఓబి వద్ద ఉన్న అప్రోచ్ రోడ్లు చాలా ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో ఆయా పాయింట్ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. అప్రోచ్ రోడ్ల విస్తరణ పనులు చేపట్టినందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు. భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. గనులు మరియు అడవులతో సహజ వనరులు సమృద్ధిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో పారిశ్రామిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నందున ట్రాఫిక్ పెరిగిపోయి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కార దిశగా భూపాలపల్లి పట్టణం చుట్టూ బైపాస్ రహదారిని 2024-25 వార్షిక ప్రణాళికలో చేర్చాలని , దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని అభ్యర్థించారు. దీంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు భూపాలపల్లి ప్రాంతం యొక్క పూర్తి ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని వివరించారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని, వెంటనే డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు



## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



దామెర ,ఏప్రిల్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువా రం హనుమకొండ జిల్లా మండలం ల్యాదెళ్ల గ్రామంలో సాగునీటి పారుదల శాఖ భవనాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో వి- హబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో నెలకొల్పాల్సిన మౌలిక వసతులు, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి ఏర్పాట్ల గురించి డిఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య లు మాట్లాడుతూ త్వరలో ప్రారంభించనున్న మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కావాల్సిన అన్ని వనరులు, సదుపాయాలను అధికారులు త్వరగా సమకూర్చాలన్నారు. మహిళలకు వివిధ ఉపాధి అంశాల గురించి తెలియజేసేందుకు శిక్షణ కేంద్రంలో అనువుగా భవనం ఉండాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించేందుకు శిక్షణా కార్యక్రమాలు అందించే ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఒ మేన శ్రీను, ఆర్డీవో డాక్టర్ కె నారాయణ తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలు అందేలా చూడాలి

### పూర్తిస్థాయి మందులు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

భూపాలపల్లి,సూర్య ప్రతినిధి ఏప్రిల్ 03 మేజర్ న్యూస్:ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని పూర్తిస్థాయి మందులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ఆసుపత్రి లోని టీ హబ్, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్, ఎన్.సి.డి సెంటర్, డైస్ బిల్డింగ్ ను పరిశీలించి తదుపరి వైద్యులతో సమీక్ష నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే స్కాన్ మిషన్ కోసం ఆసుపత్రి సూపరింటెండెంట్ తో కలిసి పరిశీలించి టీ హబ్ లో ఒక గదిని ఎన్.సి.డి సెంటర్ ఏర్పాటు చేసిన గదులను గుర్తించారు. టీ హబ్ లో రోగుల పట్టికను పరిశీలించి టీ హబ్ లో జరుగుతున్న పరీక్షల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డ్రగ్ స్టోర్ లో నిల్వ ఉన్న మందుల వివరాలు అడిగి రిజిస్టర్ ను పరిశీలించారు. జిల్లాలో ఆసుపత్రులకు వైద్య సేవలకు వచ్చే ప్రజలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల మందులు, యాంటీ బయోటిక్స్ ఇతర అత్యవసర వ్యాక్సిన్లను,



మందులను అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. పక్కనే ఉన్న డైస్ బిల్డింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో జరుగుతున్న సేవలు, సౌకర్యాలు, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. ఆసూపత్రిలో కావలసిన అవసరాలపై నివేదికలు అందించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,



ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పాలంపేట జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో

# వాటర్ ప్లాంట్ ప్రారంభం



**-విద్యార్థులు సురక్షితమైన నీటినే త్రాగాలి**

**-కమ్యూనిటీ డెవలప్ మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీను**

వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రంలోని పాలంపేట జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మినరల్ ప్యూరిఫై వాటర్ ప్లాంట్ ను గురువారం ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సమిండ్ల వీరేందర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చెవిటి శ్రీను, మరియు పాలంపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవ్య రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేటి సమాజంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం వలన మరియు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన నీటి కాలుష్యం ఎక్కువగా అవుతున్నది ఇందువలన కలుషిత నీటిని త్రాగడం వలన పిల్లలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. మనం సురక్షితమైన నీటిని మాత్రమే త్రాగవలెను అందువలన ప్రతి ఒక్కరూ ప్రతి నీటి చుక్కను సేవ్ చేసి భావితరాలకు అందించాలని వారు కోరారు. కమ్యూనిటీ మినరల్ ప్యూర్ వాటర్ ప్లాంట్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెట్టడం వలన ప్రాథమిక పాఠశాల పిల్లలు అంగన్వాడి పిల్లలు ప్రతి ఒక్కరికి కూడా మినరల్ వాటర్ ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారని వారన్నారు. ఇట్టి ప్లాంటును మనం సక్రమంగా నిర్వహిస్తూ కాపాడుకోవాలని విద్యార్థులకు వారు తెలియజేశారు. అనంతరం సభాధ్యక్షులు వీరేందర్ మాట్లాడుతూ మంచి నీటిని వృధా చేస్తే కన్నీరు కూడా మానవులకు మిగలదని మంచినీరును పొదుపుగా వాడుకుంటేనే భావి తరాలకు మనుగడ ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మినరల్ వాటర్ ప్లాంటేషన్ ఏర్పాటుచేసిన కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శ్రీను, ఎన్ స్వప్న డిహెచ్ఈడబ్ల్యూ, స్వర్ణలత డిసిపియు,డిస్టిక్ చైల్ ప్రొటెక్షన్ యూనిట్. ఎన్ గీత, శిరీష చైల్ వెల్ఫేర్ సూపర్వైజర, పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాస్, అనిల్ కుమార్, కే రవి, ఏం సంతోష్, ప్రశాంత్,శివరంజని,మహేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.





## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## వేమునూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం, ఏప్రిల్ 03, మేజర్ సూర్య న్యూస్: దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవడంతోపాటు ప్రజాస్వామ్య పాలనకు సంఘటితం కావాలని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. టిపిసిసి ఆదేశాల మేరకు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపుమేరకు మండలంలోని చింతకాని, ఇబ్రహీం పల్లె, బయ్యారం గ్రామం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలను కాపాడాల్సిన కేంద్రం నాశనం చేసే విధంగా నడుచుకుంటున్నారని ఆరోపించారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని అన్నారు. జై బాపు జై భీమ్, జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ ఎంపిటిసి జాడి మహేశ్వరీ రమేష్, బిసి సెల్ మండల అధ్యక్షులు కొట్టే ప్రభాకర్, కొట్టే శ్రీహరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, మాజీ సర్పంచులు రఘురాం నాయక్, కోడి రవికుమార్. కుంభం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి



### కురుమ సంఘం మండలాధ్యక్షుడు ఒగ్గు రాజు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్03,మేజర్ న్యూస్(సూర్య): మామూనూర్ ఏయిర్ పోర్టుకు తెలంగాణ సాయుధపోరాటంలో అమరుడైన దొడ్డి కొమురయ్య పేరును పెట్టాలని స్టేషన్ ఘనపూర్ కురుమ సంఘం మండలాధ్యక్షుడు ఒగ్గు రాజు డిమాండ్ చేశారు.దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద ఒగ్గు రాజు ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న స్వామి దేవస్థానం అలాగే ఐలోని మల్లన్న స్వామి ఆలయ ఛైర్మెన్ పదవులు కురుమలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజం నవాబుకు వ్యతిరేఖంగా పోరాడి తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని కోరారు. అలాగే ఒగ్గు కళా సామ్రాట్ కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ చుక్క సత్తయ్య పేరుమీద ఒగ్గు కళాక్షేత్ర నిర్మాణానికి అవసరమయ్యే మూడు ఎకరాల భూమిని జనగామ జిల్లా కేంద్రంలో కేటాయిస్తూ భవన నిర్మాణాన్ని ప్రభుత్వం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా దొడ్డి కొము రయ్య కురుమ భవనాన్ని జిల్లా కేంద్రంలో నిర్మాణంవెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కురుమల ఆత్మ గౌరవ భవనానికి భూమి కేటాయింపులో జాప్యం చేయకుండా సంబందిత శాఖ అధికారుల ద్వారా అనుమతులు వెంటనే ఇప్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే నామినేటెడ్ పోస్టులలో కురుమలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు .కురుమల మీద,గొర్ల కాపరులమీద దాడులకు పాల్పడు తున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మేకల మల్లేశం,భుయ్య గట్టయ్య,కట్ట భీరయ్య,గుంటి మల్లయ్య, చెట్కూరి రవి,అమురాజి కుమార్,పొన్న భీరయ్య,ఒగ్గు లింగయ్య,పొన్న ఎల్లయ్య,పోతె యాకయ్య,ఏనుగుల వెంకటేష్,శవల్ల కుమార్, పెద్ది బాబు,చిమ్మ శ్యామ్ గుంటి కుమార్,చెట్టె వెంకన్న,కోటే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



## డిఎంఎఫ్‌టి నిధులతో నాలుగు బోర్లు మంజూరు

## మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

## తెలిపిన మల్లారం గ్రామ ప్రజలు

మల్హర్, ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం, రావులపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక నాయకులు తెలుపగా ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ వెంటనే స్పందించి డిఎంఎఫ్టీ నిధులను మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాగా గురువారం మంజూరైన డిఎంఎఫ్టీ నిధులతో నాలుగు బోరు బావులకు భూమి పూజ నిర్వహించారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు మల్లారం గ్రామ ప్రజల తరపున ప్రత్యక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నేరేడుకొమ్మ రాజేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి అవిర్నేని రూపేష్ రావు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు లింగన్నపేట మురళి, మాజీ ఎంపీటీసీ ఆవిర్నేని ప్రకాష్ రావు, భూక్యా రాజునాయక్, మాజీ గ్రామ అధ్యక్షులు రెవెల్లి లింగయ్య, మాజీ వార్డ్ సభ్యులు లింగన్నపేట శ్రీధర్, మేకల రాజయ్య, కుంట సదానందం, సీనియర్ నాయకులు మెచినేని ఆగారావు, నాయకులు బి స్వామి రావు, పెరుక సురేష్ , జంగా జంపయ్య, తోట సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7,8 వ తేదీలో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం

కాటారం , ఏప్రిల్ 03, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడ మైదానంలో శ్రీపాద ట్రస్ట్, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 7, 8 తేదీలలో ఉచిత కంటి వైద్య శిబిరం సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఏప్రిల్ 7, 8 వ తేదీ లలో కాటారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరం శ్రీపాద ట్రస్ట్, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని, పరీక్షలలో సమస్యలను గుర్తించి వారికి కంటి అద్దాలు ఇస్తారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైతే హైదరాబాద్ పుష్పగిరి హాస్పిటల్ లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని పేషెంట్లకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. కాటారం, మహ ముత్తారం, మల్హర్, మహాదేవపూర్, పలిమెల మండలాల ప్రజలు సేవలను వినియోగించుకొని ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఆశా డే సందర్భంగా 108, 102 సర్వీసెస్ గురించి ఏ విధంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. వేసవి సందర్భంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బ కు గురైన వారికి ఏ విధంగా రమ చికిత్సలు చేయాలో తెలియజేశారు. అంబులెన్స్లలో



వడదెబ్బకు సంబంధించి ఫస్ట్ ఎయిడ్ కిడ్స్, ఐస్ ప్యాక్స్, చిల్లర్ బాక్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశ కార్యక్రమంలో కాటారం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, డాక్టర్ సందీప్, కాలేశ్వరం వైద్యాధికారిణి డాక్టర్ సుష్మిత, డాక్టర్ కళ్యాణి ,అంబటిపల్లి వైద్యాధికారి వినయ్, తాడిచెర్ల వైద్యాధికారి మహేందర్ నాథ్ యాదవ్, ఆప్తమిక్ ఆఫీసర్స్ బూరుగు రవి, సత్యనారాయణ ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, సిహెచ్ఓ నిర్మల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారులు.



## బాధితులకు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత

నెక్కొండ ఏప్రిల్ 3: నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు గురువారం ఎస్సై మహేందర్ బాధితులు ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 14 సెల్ ఫోన్లు సుమారు రెండు లక్షల 50 వేల విలువగల వాటిని ట్రేస్ చేసి పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేయడం జరిగింది. వరంగల్ సిపి, ఈస్ట్ జోన్ డిసిపి ఆదేశాల మేరకు సెల్ ఫోన్లు బాధితులకు అందజేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎవరైనా తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్లో సంప్రదిం చాల న్నారు. సెల్ ఫోన్లను ట్రేస్ చేయడంలో ప్రతిభ కనబరిచిన విపిసి మంజుల, పిసి నరేష్ లను ఎస్ఐ మహేందర్ అభినందించారు.

## ఎన్ హెచ్ ఆర్ సి గీసుగొండ మండల చైర్మన్ గా మంద రాజేందర్



గీసుగొండ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య)జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్,రాష్ట్ర చైర్మన్ బద్దిపడీగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాల్నే లక్ష్మి,జిల్లా చైర్మన్ గంగుల అశోక్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా గీసుగొండ మండలం చైర్మన్ గా మంద రాజేందర్ ను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా చైర్మన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి సంస్థలో సభ్యుడిగా ఎల్లప్పుడూ రాష్ట్ర చైర్మన్, జిల్లా చైర్మన్ లకు సహకరిస్తామని సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని,పేద ప్రజల తరపున చట్టపరమైన ప్రక్రియలో మన హక్కులకు భంగం కలుగకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మద్యం సేవించిన ఐదుగురు వాహనదారులకు జైలు

వరంగల్ లీగల్: ఏప్రిల్ 3: మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన చిన్న రేణుబాబు,రాచుటి బాలచంద్రుడు,భూక్యా కొమురెల్లి,సల్ల రాజేష్ లకు 2 రోజుల జైలు శిక్ష, వేముగంటి రవీందర్ కు ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప గురువారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో మంగళ ,బుధవారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు గురువారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ పైన పేర్కొన్న వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ ఆ వ్యక్తులను పరకాల సబ్ జైలుకు తరలించారు. అలాగే మోటారు వాహన చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడిపిన 16 మంది వ్యక్తులకు రూపాయలు 20,600/- జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## నేటి జాబ్ మేళాను యువత వినియోగించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు - వజ్ర రాజు



గీసుగొండ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య): నేడు పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్లో నిరుద్యోగుల కోసం ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు వజ్ర రాజు పిలుపునిచ్చారు.నేడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.డిగ్రీ పూర్తి చేసిన యువతీ,యువకులు దరఖాస్తులతో ఇంటర్వ్యూకు హాజరై ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు.జాబ్ మేళాలో 60 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.

# సబ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

కమలాపూర్ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలో ని వంగపల్లి, మర్రిపల్లిగూడెం సబ్ సెంటర్లను గురువారం హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. సబ్ సెంటర్లలో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్ సెంటర్లలో బాలింతలకు వయోవృద్ధులకు అందుతున్నటువంటి సేవలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రసవానంతరం నుండి సంవత్సరం వరకు ప్రసవించిన మహిళల ఆరోగ్య పరిస్థితులను ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అడిగి తెలుసుకోవాలని వారికి ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రసవం కోసం దూరప్రాంతాలకు వెళ్లకుండా కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు వారికి అవగాహన కల్పించాలన్నారు. వంగపల్లి లో నిర్మాణం పూర్తిచేసుకుని ఉన్న ఉప కేంద్ర భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గుండేడు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవల గురించి అడిగి





తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారికి వైద్యం అందిస్తున్నారా లేదా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల వేస్తున్నారా లేదా అని ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం సమయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్,పిడిఎమ్ఓ డాక్టర్ సంయుక్త, హెల్త్ సూపర్వైజర్లు వెంకట రమణారెడ్డి, థామస్, అమృత, హెల్త్ అసిస్టెంట్లు రాము, బాబు, ఏఎన్ఎం లు సరోజ, ప్రేమలత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్ఐ రేఖ అశోక్**

**పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్ఐ**



గణపురం రూరల్ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ సూర్య: నూతన టెక్నాలజీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు.ఇటీవల సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న బాధితులకు గురువారం పోలీస్ స్టేషన్ లో అందజేశారు. సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న వారిలో కర్కపల్లి గ్రామానికి చెందిన తూముల రాకేష్ బుర్రకాయలగూడెం కు చెందిన బూర రాములు గణపురం మండలం కేంద్రానికి చెందిన దండుగుల గణేష్ కొండాపూర్ కు చెందిన మామిడి జనార్దన్, బుద్దారం గ్రామానికి చెందిన మహమ్మద్ షబానా లు తమ ఫోన్లు పోయాయని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా, గణపురం పోలీసులు మొబైల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రేఖ అశోక్ మాట్లాడుతూ ప్రజలకు మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని అధునాతన టెక్నాలజీ నీ ఉపయోగించి మొబైల్స్ ను సులువుగా గుర్తించవచ్చని, దొరికిన మొబైల్స్ తమ వద్ద ఉంచుకోకుండా పోలీస్ స్టేషన్ లో అప్పగించి మంచి మనుసును చాటుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్లు అందుకున్న వ్యక్తులు గణపురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు**

**కోయిల క్రాంతి**



రేగొండ,ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ (సూర్య) : పేద ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించడంతో తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. నాడు తెలంగాణ ప్రజలు పురుగుల బియ్యం తిన్నామని, ఇకపై సన్న బియ్యం తినబోతున్నామనే ఆనందంలో ఉన్నారని తెలిపారు. ఆహారం లేక పేద ప్రజలు చనిపోవద్దనే ఉద్దేశంతో ఆనాటి యూపీఏ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తీసుకొచ్చి పేద ప్రజల కడుపు నింపిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మధ్య తరగతి ప్రజల కలలని నిజం చేస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా పాలాభిషేకాలు చేస్తున్నారని అన్నారు. కొత్తగా సన్న బియ్యం ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం పై రూ.2858 కోట్లు అదనపు భారం పడనుందని, అయినా లెక్క చేయకుండా తెలంగాణ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. సన్న బియ్యంతో పాటుదశల వారిగా పప్పు ఉప్పు చక్కెర గోదుమలు ఇవ్వడానికి కూడా ప్రజా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోయిల క్రాంతి తెలిపారు.



## సన్న బియ్యం పంపిణీ ఓ చారిత్రక నిర్ణయం

రాయపర్తి, ఏప్రిల్ 3(మేజర్ న్యూస్ సూర్య): పేద,ధనిక తేడా లేకుండా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి చారిత్రక నిర్ణయానికి శ్రీకారం చుట్టారని ఈ పథకం పేద ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని గన్నారం,కేషపురం, కొండూరు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను లబ్ధిదారులందరికీ చేరే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగమణి,ఎంపీడీవో కిషన్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ చంద్రమోహన్, ఏ ఓ వీరభద్రం, ఎం పీ ఓ ప్రకాష్,కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండీ నయీమ్,యాకుబ్ నాయక్,కాజా,మచ్చ రమేష్, గారె బిక్షపతి,కుంట రమేష్, నర్సింహ మూర్తి,ఎండీ రఫిక్,ఎండీ గౌస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి



**నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన**

**కష్టపడే వారికి ఏలాంటి వ్యాధులు దరి చేరవు**

**హాస్టల్లు ఇల్లు లాంటివి**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

తాడ్వాయి ఏప్రిల్ 03మేజర్ న్యూస్ సూర్య : విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు.ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుడ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని,రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా తిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ములుగు మండలం జగ్గన్నపేట, తాడువాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని,చిన్నతనం నుండే కంప్యూటర్ ధ్యానం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని,రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని,పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, ప్రధానోపాధ్యాయురాలు రేవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్, మాజీ సొసైటీ చైర్మన్ సాంబయ్య,మాజీ సర్పంచ్ ఇరుప సునీల్,పాక రాజేందర్, బండారు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**ఏఐఎస్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మొహమ్మద్ యూనుస్**

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 03,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వం అక్రమం గా హెచ్ సి యూ భూములను వేలం వేయడాన్ని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా సచివాలయం ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఏఐఎస్ ఎఫ్ నాయకులను స్టేషన్ ఘనపూర్ పోలీసులు గురువారం తెల్లవారుజామున 5 గంటలకు ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు యూనుస్, పృథ్వీ మాట్లాడుతూ పచ్చని అడవిని ప్రభత్వం నాశనం చేస్తుందని హెచ్ సి యూ భూములను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పచెప్పేందుకు చూస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అంటూ మాటలు చెప్పి పోలీస్ పాలనను నిర్వహిస్తుందని బుల్డోజర్ లు ఎక్కించి యూపీ తరహా నియంతృత్వ పోకడలకు పోతుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలబడాలంటే యూనివర్సిటీ భూముల జోలికి రావద్దని వస్తే ప్రభుత్వ మనుగడ కష్టం అవుతుందని హెచ్చరించారు.

విద్యార్థి ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని అలాంటి విద్యార్థి లోకం యూనివర్సిటీ భూముల కోసం మరో ఉద్యమానికి నాంది పలుకుతామని అన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హెచ్సియు విద్యార్థుల పట్ల కర్కశంగా, అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తూ, అక్రమ లాఠీ చార్జీలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీ ఛార్జికి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. హెచ్,సి,యు. భూములను కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హెచ్సీయూలో చెట్లను నరకడం ప్రజాస్వామిక వ్యతిరేక చర్యగా అభివర్ణించారు.



## కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుదాం...

**తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్..**

**మార్కెట్ లోనే క్రయవిక్రయాలు జరగాలని రాస్తారోకో...**



కేసముద్రం ,ఏప్రిల్ 3 ,మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మార్కెట్ యార్డ్, మిల్లులు,ట్రేడింగ్ కంపెనీలో పనిచేసే దడువాయి, హమాలీ, కూలీ,బండి హమాలీ కార్మికులు పని కోల్పోతున్నారని పేర్కొంటూ కార్మికుల హక్కుల రక్షణకై హమాలీ యూనియన్ పట్టణ అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన గురువారం మార్కెట్ బజారులో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా శివారపు శ్రీధర్ రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతూ..కేసముద్రం వ్యవసాయ మార్కెట్ దేశంలోనే పేరుగాంచిన మార్కెట్ అని, ప్రధానమంత్రి ఎక్స్ లెంట్ అవార్డు పొందిన మార్కెట్ అని అన్నారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు మార్కెట్లోనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వే బ్రిడ్జ్ ల వద్ద కాంటాలు జరగడం మూలాన దడ్వాయికి, హమాలికి కూలికి,బండ్ల కార్మికులకు తీవ్రమైనటువంటి నష్టం జరుగుతుంన్నదున కార్మికుల ఐక్యమై హక్కులు సాధించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. మార్కెట్ బయట క్రయవిక్రయాలు జరిగితే కార్మికుల తరపున పోరాటం చేస్తామని శివారపు శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం నాయకులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు బట్టు నాగేశ్వరరావు, కొట్టం అంజయ్య,ఐ ఎఫ్ టి యు నాయకులు బట్ట మేకల రాజు,బండి రాజు, దడువాయి యూనియన్ నాయకులు ఆంగోత్ మంగిలాల్,సింగిరెడ్డి కృష్ణ, నాగేంద్రబాబు,బేతి రాజు, మోటపోతుల శ్రీను, హమాలీ యూనియన్ నాయకులు బండి రాజు, ఎస్ కే జిలాని, అల్లం వెంకన్న, భూక్య బిచ్చ, ప్రవీణ్,సంజీవ,కాసు సూరయ్య, యాకయ్య, కూలి యూనియన్ నాయకులు సకినాల ఐలయ్య,రాధక్క,అంతు తార,సాంబ లక్ష్మి, నీల,ఏమి, జాటోత్ మంజుల, పిన్నోజు విజయ, బాదావత్ కవిత, బోడ తార, బులీ, బీహార్ కార్మికులు చందన్ కుమార్ యాదవ్, సోహాన్ యాదవ్, జోగేంద్ర యాదవ్, కపిల్ యాదవ్, రాజేష్ యాదవ్, నందన్ కుమార్ యాదవ్, పప్పు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య, పయ్యావుల అనిల్, సురేష్, స్వామి, బానోత్ నాగు, దండు ఎల్లమ్మ, జయమ్మ, రజిత, అందే నీల, సుమతి, సోనా, సరస్వతి, వెంకన్న, ఈరియా తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు అండగా పెద్దముప్పారం అమ్మవడి అనాద ఆశ్రమం

**- జన్మ దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ**

**- దళిత జర్నలుస్ట్ ఫోరమ్ నాయకులు పంతం విజయెందర్**



దంతాలపల్లి ఏప్రిల్03(సూర్య న్యూస్)మండలంని పెద్దాముప్పారం గ్రామం లో దిక్కు లేని అనాదలను చేరదీసి, అన్ని వారే ఐ ఆధుకుంటున్న అమ్మవడి అనాథ ఆశ్రమ సేవలు కొనియాడ వదగినవని దళిత జర్నలిస్టు ల ఫోరమ్ రాష్ట్ర నాయకులు పంతం విజయెందర్ అన్నారు, అయన పుట్టిన రోజు సందర్భంగా గురువారం పెద్దాముప్పారం గ్రామం అమ్మ వడి అనాథ ఆశ్రమానికి కుటుంబ సమేతంగా,వచ్చి వృద్ధులకు పండ్లు పంపిణి చేసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నట్లు ఆశ్రమ నిర్వాహక సభ్యులు కాటి రాములు తెలియజేశారు, అనాథలను ఆదుకోవడానికి దాతలు, ప్రభ్యత్వం ముందుకు రావాలని కోరారు,మానవ సేవే దేవుడి సేవా అని అన్నారు,

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులు...






**రాజీవ్ నగర్ కాలనీలో పాఠశాల తాళం తీయని వైనం..**

**ఉపాధ్యాయుల కోసం విద్యార్థుల నిరీక్షణ..**

**ఉపాధ్యాయులకు సంజాయిషి మెమోలు జారీ..**

**ఒక రోజు వేతనం నిలిపివేత...**

**మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి...**

కేసముద్రం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాల విధులకు హాజరు కాకపోవడంతో పాఠశాల తరగతి గది తాళం తీయకపోవడం వల్ల విద్యార్థులు వరండాలో కూర్చొని ఉపాధ్యాయుల కోసం నిరీక్షించిన సంఘటన మండలంలోని రాజీవ్ నగర్ తండాలో గురువారం చోటుచేసుకుంది.ఈ విషయమై కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం..కేసముద్రం మండలంలోని రాజీవ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రారంభ సమయానికి ఉపాధ్యాయులు లేరని గ్రామస్థుల అందించిన సమాచారం మేరకు పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. పాఠశాలలో పనిచేయుచున్న ఇద్దరు ఉపాధ్యాయులు పద్మశ్రీ, రాజు పాఠశాలకు సమయానికి రాకుండా ఆలస్యంగా విధులకు హాజరైనట్లు నిర్ధారించుకొని, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి సూచనల మేరకు సమయపాలన పాటించని సదరు ఇద్దరు ఉపాధ్యాయులకు సంజాయిషీ మెమోలు జారీ చేయడంతో పాటు ఒకరోజు వేతనము నిలిపివేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అందరూ విధిగా సమయపాలన పాటించాలని, సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మొక్కజొన్న పంట క్షేత్రాన్ని సందర్శించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..



కేసముద్రం,ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గాంధీనగరం శివారు మేకపోతుల మోహన్ రెడ్డి తన రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో అంకుర్ భాస్కర్ మొక్కజొన్న పంటను సాగు చేయగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మొక్కజొన్న పంట క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ ..రైతులు మంచి విత్తనాలను ఎన్నుకోవాలని తెలిపారు. భాస్కర్ అనే విత్తనము ఎత్తు పెరగదు గాలికి వర్షానికి అడ్డం పడదు కంకి పొడవుగా ఉంటుందని కలర్ చాలా బాగుంటుందని, మార్కెట్లో అధిక ధర పలుకుతుందని, రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంకుర్ సీడ్స్ ఎఎస్ఎం నాగేంద్రబాబు మాట్లాడుతూ భాస్కర్ అనే విత్తనము రైతులకు నమ్మకం కలిగినదని, మార్కెట్లో అధిక ధర పలుకుతుందని నమ్మకంగా పెట్టుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ హనుమంతరావు,చీరాల జ్ఞానేశ్వర్, వక్కల శ్రీనివాస్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఓలం రమేష్, డీలర్స్ కోయగూరి యాకూబ్ రెడ్డి, రత్నం, ఓలం వీర భద్రం, శ్రీనివాసరావు, సందీప్, శేఖర్, శివకుమార్, వెంకన్న, రాజు, శేఖర్, దినేష్, వేముల రవి, రావుల మురళి,కంపెనీ ప్రతినిధులు బానోతు మధు, గండి శ్రీనివాస్, మహమ్మద్ అజిత్ పాషా, రాజు,రైతులు మేకపోతుల రవీందర్, పెద్దగాని రవి, శ్రీధర్, రాజు, గంగరాజు, కొర్రి శ్రీనివా,స్ తోట నాగయ్య, వివిధ గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# విగ్రహప్రతిష్ట ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**- యాదవుల కులదేవతకు నూతనఆలయ నిర్మాణం**

**- గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన**

**- భక్తులు భారీగా హాజరుకావాలి: ఆలయ కమిటీ**



మరిపెడ,మార్చి 03,మేజర్ న్యూస్(సూర్య):యాదవుల కులదేవత ఇలవేల్పు శ్రీ శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో భక్తులు భారీగా పాల్గొనాలని రాంపురం శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయ కమిటీ యాదవ కుల సంఘ పెద్దలు భక్తులను కోరుతున్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి 13వ తారీకు వరకు వేద పండితులు బ్రహ్మశ్రీ అప్పి రవిశంకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులతో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవములు నిర్వహించడం జరుగుతుందని,ఏప్రిల్ 9న విగ్రహాల ఊరేగింపు,ఏప్రిల్ 11న గణపతి పూజ,హోమాలు మొదలైన పూజా కార్యక్రమాలు,ఏప్రిల్ 12న స్థాపిత దేవత హవానములు,రుద్ర దుర్గా హోమాలు,కలన్యాస వాహనము, ధాన్యాది,పుష్పాది,ఫలాది, శయ్యాది వాసములు,షోడ, శోపచార పూజ,మంత్ర పుష్పము తీర్థప్రసాద వితరణ ఉంటాయని, ఏప్రిల్ 13 ఆదివారం చైత్ర బహుళ పాడ్యమి రోజున ఉదయం 8 గంటల 31 నిమిషములకు చిత్త నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తములో యంత్ర విగ్రహ ప్రతిష్ట,బలి ప్రధానము,అవృదస్థానము నేత్ర దర్శనము వేద పండితులచే ఆశీర్వచనము ఉంటాయని తెలిపారు. కావున ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు నియమ నిష్ఠలతో వచ్చి గంగమ్మ తల్లిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు యాదవ కుల సంఘ పెద్దలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కొమ్ము నరేష్,కొమ్ము చంద్రశేఖర్,కోడి శ్రీకాంత్,వల్లపు లింగయ్య, కొమ్ము లింగయ్య,కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము ఐలయ్య,కోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత,,,



పెద్దవంగర, ఏప్రిల్ 3, (సూర్య న్యూస్)మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన చిర్ర శ్రీరాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపటి శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిర్ర అంజయ్య, సోమయ్య, పరుశ, సురేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం..



కేసముద్రం,ఏప్రిల్ 3 ,మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీపరిధిలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థి పోతరాజు వరుణ్ తేజ్ ఇటీవల ప్రకటించిన నవోదయ ఫలితాలలో 6వ తరగతి లో ప్రవేశం పొందాడు.గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థి వరుణ్ తేజ్ ని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సన్మానించారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. నవోదయ విద్యాలయంలో వరసగా ఐదు సంవత్సరాలు సీట్లు సాధించి జిల్లాలోనే ఏకైక విద్యాసంస్థగా శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, విద్యార్థి తల్లిదండ్రులు రమేష్, మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



గూడూరు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య ):మహుబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి దామరవంచ లక్ష్మీ తండ కోబల్ తండా బోల్లెపల్లి ఉండంగా గ్రామాలకు రెండు లక్షల రూపాయల చెక్కులు మంజూరి అవ్వగా లబ్దిదారులకి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా కన్నబోయిన వెంకన్న బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మండల మల్లేష్ దామరవంచ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు నూనావత్ శీను మాజీ ఎంపీటీసీ బోడ భాస్కర్ దారావతు మంజ సంపంగి వెంకన్న మండల యువ నాయకులు దారావతు రమేష్ వాంకుడోత్ చందు కుర్ర నవీన్ బానోతు రవి మాలోతు వీరేష్ బానోతు మోహన్ పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే..

### - పత్తికుంట తండాలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలి..
### - సిపిఐ(ఎం)గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య



మరిపెడ,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పత్తికుంటతండాలో గత మూడు నెలల నుండి వీధిలైట్లు వెలగటం లేదని , అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు తక్షణమే అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య అధికారులను కోరారు.సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక,రాజకీయ స్థితిగతులపై శనివారం పత్తికుంట తండాలో బృందం సభ్యులు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఈ తండాలో రెండు బజారులకు వీధిలైటు జరగక చిమ్మ చీకటి ఉన్నట్లు తండావాసులు మా దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు.తండాలో ఒక బజారుకు సీసీ రోడ్డు లేదని దానిని నిర్మించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది మా తండా పై సవతి తల్లి ప్రేమను చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన పట్టించుకోలేదని బృందానికి గిరిజన మహిళలు ఆవేదన వెళ్ళబుచ్చారు.సైడ్ కాలువలు లేవని వెంటనే సైడ్ ను ఉపాధి హామీ పనులలో భాగంగా నిర్మించాలని,కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నందిపాటి వెంకన్న,జిన్న లచ్చయ్య,సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న,తండావాసులు జాటోత్ బుజ్జి,జాటోత్ కవిత,జాటోత్ కాంతి,బుజ్జి కౌసల్య,నీల,సమత,ఉమా తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి



### తహసిల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 03(మేజర్ న్యూస్ సూర్య):ప్రతి ఒక్కరు రోజు సన్నబియ్యం తినాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలని తహసిల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సన్న బియ్యం పంపిణీ విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సజావుగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. బియ్యం పంపిణీ తీరును పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలన్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగిందని, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను రేషన్ డీలర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సూర్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, రాజు, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలోనే వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తాం



### వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల ఆకాంక్షను నేరవేర్చుతాం
### రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క..

కొత్తగూడ, ఏప్రిల్ 03 (మేజర్ న్యూస్ (సూర్య)పజా పాలన లోనే వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల యొక్క చిరకాల ఆకాంక్ష అయిన ఇళ్ల స్థలాల మంజూరు సమస్యను కూడా పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క పేర్కొన్నారు. గురువారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసన సభ్యురాలు, రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు ములుగు క్యాంప్ కార్యాలయంలో ఐజేయు సభ్యులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించినటువంటి వర్కింగ్ జర్నలిస్టులను అన్యాయాలకు గురి చేసినటువంటి దుస్థితి గత పాలకులదేనని, కెసిఆర్ కు వత్తాసు పలికే కొన్ని మీడియా యాజమాన్య సంస్థలతో కుమ్మక్కై మీడియా రంగాన్ని అనేక విభాగాలుగా విభజించి ఫోర్త్ ఎస్టేట్ అనే రంగాన్ని పూర్తిగా కనుమరుగు అయ్యే విధంగా వ్యవహరించిన తీరు నాటి పాలకుల పాపమేనని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇళ్ల స్థలాల మంజూరు,ఆరోగ్యశ్రీ ,హెల్త్ కార్డుల మంజూరు, వర్కింగ్ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో విధి విధానాలు చేపడుతున్నామని, కచ్చితంగా వర్కింగ్ జర్నలిస్టులకు చిరకాల ఆకాంక్ష కోరికైనా ఇళ్ల స్థలాల మంజూరుకు కచ్చితంగా తన వంతు కృషి ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్. కె .సల్మాన్ పాషా, జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శిలు తీగల ప్రేమ్ సాగర్, ఈక నరేష్, ఉబ్బని శ్రీహరి, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, యూనియన్ నాయకులు చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, తాటి సుదర్శన్, బిక్షపతి, గట్టి సుధాకర్, అశోక్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు...

## గూడూరు లో ఘనంగా శివాజీ మహారాజ్ 345 వ వర్ధంతి



గూడూరు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య ):మండల కేంద్రంలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో గురువారం రోజున శివాజీ మహారాజ్ 345వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ శివాజీ మార్గంలో యువత సబ్బండ వర్గాలు అందరూ పయనించాల్సిన అవసరం ఇప్పుడు ఉందన్నారు శివాజీ విద్య వీరుడు విద్య తంతాలలో మాత్రమే కాకుండా పాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రధాన్యుడు మంత్రి మండలి విధానం విదేశం విదేశాంగ విధానం పటిష్టమైన గూడాచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యాయామం చేయక ప్రజా సంక్షేమ కోసమే పాటుపడ్డారు అన్నారు

ఈ కార్యక్రమంలో పద్యాలు వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వీరస్వామి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా భరోసా

## -ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 3, మెజర్ న్యూస్ (సూర్య):బాధితులకు అండగా జిల్లా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. భరోసా సెంటర్ నుండి బాధితులకు అందవలసిన తక్షణ సహాయం కింద ఎనిమిది మంది బాధితులకు మొత్తం అరవై అయిదు వేల రూపాయలు(65000) చెక్కులు మరియు ఒకరికి కుట్టు మిషను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో డి ఎస్పీ తిరుపతి రావు,భరోసా ఇంచార్జి ఎస్సై ఝాన్సీ, భరోసా టీం జ్యోష్ణ, సాహిత్య, జయశ్రీ,బేబీ,పార్వతి,రేణుక, మౌనిక పాల్గొన్నారు.

## ఈనెల 8న పద్మశాలి మండల కమిటీ ఎన్నిక



శాయంపేట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ సూర్య : అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న శాయంపేట మండల పద్మశాలి కమిటీ ఎన్నుకోబడుతుందని మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనంలో ఏర్పాటు చేసిన గ్రామ కమిటీ సమావేశంలో అధ్యక్షులు బాసాని ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల కమిటీ తో పాటు యువజన కమిటీ, మహిళా కమిటీలను కూడా ఎన్నుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికకు అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడ్నాల నరేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, దిడ్డి రమేష్, కార్యదర్శి వైద్యం రాజగోపాల్, తౌటం రవీందర్,మీడియా కోఆర్డినేటర్ పులి కంటి రాజేందర్, నల్ల సత్యనారాయణ, తదితరులు హాజరవుతారని అన్నారు. పద్మశాలి మండల కమిటీ ఎన్నిక జరుగుతున్నందున మండలంలోని పద్మశాలి కుల బాంధవులందరూ పాల్గొని మండల కమిటీ ఎన్నికకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# తెలంగాణ భగత్ సింగ్ "దొడ్డి కొమురయ్య"

### -తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు,

### -హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుక,

### -పోరాట యోధుడికి ఘనంగా నివాళులర్పించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



పెద్దవంగర, ఏప్రిల్ 3, (సూర్య న్యూస్)తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు. గురువారం వడ్డేకొత్తపల్లి గ్రామంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, 1946 నుండి 1948 వరకు చేసిన వీరోచిత పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని, భారతదేశానికి స్వతంత్రం వచ్చిన కానీ తెలంగాణలో మాత్రం కొన్ని ప్రాంతాలు స్వాతంత్రానికి నోచుకోకుండా దేశముఖ్ నవాబుల ఆధీనంలో పనిచేస్తున్న భూస్వాములైన దేశముఖ్ దొరలు దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ప్రజలను వెట్టి చాకిరి, దోపిడీకి గురి చేస్తుంటే, దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. 1946 జులై 4 విసునూర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అల్లరి మూకలు చెలరేగితే తెలంగాణ సాయుధ పోరాట సేనాని ఆరుట్ల రామచంద్రారెడ్డి తో కలిసి దొడ్డి కొమరయ్య మరియు ప్రజలంతా తిరగబడి కర్రలు గుణపాలతో చేసిన వీరోచిత పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకి తూటాలకు బలైన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మాత్రమేనని కొనియాడారు. ఇప్పటికీ తెలంగాణ గ్రామాలలో అక్కడక్కడ దొరలు అహంకారపూరితంగా వ్యవహరిస్తూ అణగారిన వర్గాలను అణిచివేస్తున్నారని రానున్న రోజులలో మరో తెలంగాణ సాయుధ పోరాటాన్ని చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని, దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుమ ప్రశాంత్, అఖిల్ , పిల్లలమర్రి సాత్విక్, దాసరి శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలి







### - కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### - మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల గ్రామంలో గడపగడపను తట్టిన కాంగ్రెస్ శ్రేణులు

కమలాపూర్ ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ సూర్య :– భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలంతా ఏకమై తిప్పికొట్టాలని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి అన్నారు. మండలంలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల గ్రామంలో రెండవ రోజు జరిగిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాజ్యాంగం పై కుట్ర చేస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాలని కోరారు. భారత రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ల ఫలాలు పొంది అధికారంలోకి వచ్చిన బిజెపి రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పేదల ఆకలి కేకలను చూసి ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో ఇక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ఇంటింటికి చేరవేయడంలో కాంగ్రెస్ శ్రేణులు ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్ లు జనగాని శివకృష్ణ, సముద్రాల కృష్ణ,కెత్తే విజేందర్,మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాలసాని రమేష్, సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, బోల్లం రాజిరెడ్డి, వాసల శ్రీనివాస్,రెక్కల నారాయణ రెడ్డి,కొండ తిరుపతి, కెత్తె రవి, పుల్ల శోభన్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్,యూత్ నాయకులు గాలిబ్ నవీన్, కొండపాక మనీష్,అనిల్, కొండపాక రాజు,కేత్తే రవీందర్, కడారి వెంకటేష్, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ





తరిగొప్పుల ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందించాలనే ఆకాంక్షతో మండల కేంద్రంలో పాటు సోలిపూర్ అక్కరాజుపల్లి గ్రామాలలో సన్న బియ్యం కార్యక్రమాన్ని అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం రోజున గ్రామంలోని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని అందించారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణంలో పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఉంటే ప్రతిపక్షాలు మాత్రం దాన్ని జీర్ణించుకోలేక ప్రభుత్వం పైన రాష్ట్ర నాయకుల పైన తప్పుడు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు భారతదేశంలో రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వరా చారి ఆర్ ఐ రవీందర్ కాంగ్రెస్ కార్యకర్తలు ఐలయ్య గాదపాక శ్రీనివాస్ రమేష్ లక్ష్మి రమ్య బాల్ నర్స్ నరసింహులు క్రాంతి రాజు సందీప్ వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు

ాలలో సన్న బియ్యం కార్యక్రమాన్ని అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం రోజున గ్రామంలోని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని అందించారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణంలో పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఉంటే ప్రతిపక్షాలు మాత్రం దాన్ని జీర్ణించుకోలేక ప్రభుత్వం పైన రాష్ట్ర నాయకుల పైన తప్పుడు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు భారతదేశంలో రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగేశ్వరా చారి ఆర్ ఐ రవీందర్ కాంగ్రెస్ కార్యకర్తలు ఐలయ్య గాదపాక శ్రీనివాస్ రమేష్ లక్ష్మి రమ్య బాల్ నర్స్ నరసింహులు క్రాంతి రాజు సందీప్ వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర




భీమదేవరపల్లి, ఏప్రిల్ 03(మేజర్ న్యూస్ సూర్య):మన దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని మల్లారం, రసూల్ పల్లి గ్రామాల్లో మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, దేశ ప్రజలందరూ రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని అన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. అంబేద్కర్, మహాత్మా గాంధీ సిద్ధాంతాలు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రయాణానికి మార్గదర్శకాలన్నారు. వాటిని సమాజంలో బలంగా ప్రచారం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్, గజ్జల సురేష్, జక్కుల అనిల్, నారగోని నరేందర్, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, వల్లెపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



### కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణీ
### - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 39 మంది లబ్ధిదారులకు రూ. 394524 విలువగల కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎలాంటి అవకతవకలకు పైరవీలకు తావు లేదని ఎలాంటి సమస్య వచ్చినా మీ ఎమ్మెల్యే గా నేను మీకు అండా ఉంటానని ప్రజలకు బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మహిపాల్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మీనారాయణ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ డిప్యూటీ తహశీల్దారు లచ్చు నాయక్ ఆర్ఐ రాజు టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బాగాల మాలతి రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎస్సీ ఎస్టీ బీసి సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ ప్రజా ప్రతినిధులు అధికారులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బోడపట్ల కొమురయ్య పార్థివదేహానికి నివాళులు

### బీఆర్ఎస్ మండల
### పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి

దేవరుప్పుల ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బోడపట్ల కొమురయ్య (45) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు బుధవారం సాయంత్రం మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం కొమురయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ సర్పంచ్ బిళ్ల అంజమ్మ యాదవరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళబోయిన గిరియాదవ్ సీనియర్ నాయకులు దుద్దుల భాస్కర్ చింత పరుశరాములు గుండె రమేష్ కంచర్ల రాములు మల్లేష్ కెమిడి సోమయ్య మరాఠీ మల్లేష్ తాటిపెల్లి శ్రీను మరాఠీ దయాకర్ పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు.



## అపరిచిత వ్యక్తులతో సైబర్ నేరాలతోఅప్రమత్తంగా వ్యవహరించాలి .....ఎస్సై రమేష్ బాబు

### సైబర్ నేరాలు,మహిళలచట్టాలపై ప్రత్యేక అవగాహ న కల్పించిన షీటీం ఎస్ఐ సునంద.....



నెల్లికుదురు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్(సూర్య) సైబర్ నేరాలపట్ల అపరిచిత వ్యక్తులతో వ్యవహరించడం పట్లవిద్యార్థులు అవగాహన కలిగి ఉండాలనిఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు అన్నారు.మహబూబాబాద్ ఎస్పీ మహిళల రక్షణ కోసం జారీ చేసిన ఆదేశాల మేరకు గురువారం నెల్లికుదురు పిఎస్ పరిధిలోని చిన్న ముప్పారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులురవీందర్ ఆధ్వర్యంలోఎస్సై రమేష్ బాబు, షీ టీం ఎస్సై సునంద విద్యార్థులకు సైబర్ నేరాలు గుడుంబా మత్తు పదార్థాలపై, మహిళారక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు చాలాముఖ్యమని,ఈ సమయంలో సినిమాలపై ఫోన్లో పై దృష్టి కేంద్రీకరించిచెడు మార్గాన్ని ఎంచుకోవద్దని అన్నారు.సమాజంలో జరుగుతున్న నేరాలువాటి రక్షణ,సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్,సోషల్ మీడియావల్లజరిగే లాభాలు నష్టాలపైగతంలో జరిగిన నేరాలపైవాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు.18 సంవత్సరాల లోపు బాలికలకుఅందిస్తున్నసేవలు,మహిళలగృహహింస వరకట్న వేధింపులు,మానసికంగా శారీరకంగా హింసించే తదితర అంశాలపైసన్నిహితంగా వ్యవహరించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. ఎవరైనా మహిళలను వేధించడం,అవహేళన చేయడం,ఉద్దేశపూర్వకంగా వెంబడించడం వంటివిచేస్తే8712656935, 7901142009 నెంబర్లకులేదా 100కు డయల్ చేసి సమాచారం అందివ్వాలని అన్నారు.ఏదైనా సైబర్ నేరాలు జరిగినట్లయితే 1930 నెంబర్ కి సమాచారం అందివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలోపోలీస్ స్టేషన్ ఏఎస్ఐ,పోలీస్ సిబ్బంది,షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

## జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన డిఎంహెచ్ఓ అప్పయ్య. ప్రోగ్రాం ఆఫీసర్ లలితాదేవి.



పరకాల రూరల్ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాటుచేస్తున్న మెగా జాబ్ మేళా 4వ తేదీ శుక్రవారం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ జరిగే పరకాల నియోజకవర్గం జాబ్ మేళా ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ అధికారి డాక్టర్ అల్లె మ్ అప్పయ్య మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలితాదేవి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు . మెగా జాబ్ మేళాలోఅధిక సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొనే అవకాశం ఉన్నందున శాసన సభ్యులు మరియు రెండు జిల్లాల కలెక్టర్ ల ఆదేశాల ప్రకారం మెడికల్ క్యాంపు ను ఏర్పాటుకు పరిశీలన చేసి స్థానిక రాయపర్తి పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో డాక్టర్ లను సిబ్బందిని మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాల్సిందిగా డి ఎమ్ హెచ్ ఒ అదేశించినారు.వెంట డాక్టర్ కొక్కొండ దివ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , పరకాల వ్యవసాయ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక.







## అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి.

హసన్పర్తి, ఏప్రిల్03, మేజర్ న్యూస్ (సూర్య).హనుమకొండ జిల్లా హసన్పర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హసన్ పర్తి జడ్. పి. హెచ్. ఎస్ హైస్కూల్లో హసన్ పర్తి పౌర సమాజం జేఏసీ చైర్మన్ అనుమాండ్ల విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో హసన్పర్తి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా పిట్టల కుమారస్వామి, కన్వీనర్ గా పెద్దమ్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జన్ను కిషన్, గౌరవ అధ్యక్షులు గా గురుమూర్తి శివకుమార్,

గౌరవ సలహాదారుగా అనుమాండ్ల విద్యాసాగర్, కో- కన్వీనర్ లుగా దీకొండ బిక్షపతి, ఎస్టి రమేష్ ఉపాధ్యక్షులుగా దాడి రాజు యాదవ్, నల్ల కిరణ్, పెద్దమ్మ క్రాంతికుమార్ ముదిరాజ్, మానుపాటి రమేష్, గోపరాజు కుమారస్వామి, పోతరాజు మధుకర్, కార్యదర్శులుగా వీసం రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు వేల్పుల సాయికుమార్, కోశాధికారి మేకల హరిశంకర్, ఉప కోశాదీకారి నేదునూరి కుమారస్వామి, మీడియా ఇంచార్జ్ దాడి చిరంజీవి యాదవ్ కార్యవర్గ సభ్యులు మట్టెడ సుమన్, మర్రి శ్రీనివాస్, కర్ణ కంటి రాకేష్ చారి, బొల్లు యుగేందర్, ఉప్పుల సురేందర్, సట్కూరి సంతోష్ రాజ్, గంట నగేష్ కన్నయ్య, ఓదెల కనకయ్య, ఎస్టి రాజు, పెద్దమ్మ ప్రశాంత్, వెలుగటి తిరుపతి రెడ్డి, శీలం వంశీ, జనగాని ప్రశాంత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి మాట్లాడుతూ..పట్టణ సమస్యలను పరిష్కరించుకోవడానికి, ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వం, అధికారుల దృష్టికి ప్రజల సమస్యలను తీసుకు వెళ్లడానికి రాజకీయాలకతీతంగా అభివృద్ధి కమిటీ పనిచేస్తుందన్నారు. గ్రామాన్ని అభివృద్ధి దశలో తీసుకవెళ్లేందుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఇందుకు గ్రామస్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాటేటి భాస్కర్ చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు హసన్ పర్తి, హసన్పర్తి గ్రామ పురోహితులు గురుమూర్తి గురుదత్తు, బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు జిర్ర అనిల్ కుమార్ దాసరి నగేష్, విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చెన్నూరి శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు ఇమ్మడి రాజేందర్, ఆర్ టి సి కార్మిక సంఘం నాయకులు మేకల యుగేందర్ పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములకు రక్షణ కల్పించాలి.



### -అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి.. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన పోలీసులు నిర్బంధం ఆపాలి... సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు..

నర్సంపేట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని విద్యార్థుల మీద ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్బంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్ బుర్రి ఆంజనేయులు,హన్మకొండ సంజీవ కలకోట అనిల్ వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర యాక లక్ష్మి, లక్క రాజు, ఐటిపాముల వెంకన్న పైస గణేష్, నాగరాజు నర్సింహా రాములు,ఎల్లయ్య, వీరన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం





**- ఆర్థిక అసమానతలు తొలగాలి..**
**పేదలు ఆర్థికంగా ఎదగాలి**
**- పేదల సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్**
**- గత పాలకులది కుటుంబ పాలన.. మాదీ ప్రజా పాలన**
**- అన్ని పథకాల్లోనూ పారదర్శకత**
**- ప్రజలు నమ్మకంతో ప్రతిపక్షాల అపోహలు తిప్పికొట్టాలి**
**- ఏడాదిలో ఒక పథకాలతో**
**కుటుంబానికి రూ.20వేల లబ్ది**
**- రైతులకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా అమలు**
**- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు**
**రాంచంద్రునాయక్**

మరిపెడ,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్(సూర్య):సమసమాజ స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం,ఆర్థిక అసమానతలు తొలగాలి.. పేదలు ఆర్థికంగా ఎదగాలి...కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని,60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందని, నాడు ఇందిరమ్మ,రాజీవ్ గాంధీ,పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ చేసిన సంస్కరణలతోనే నేటికి దేశం నడుస్తోందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని తానంచర్ల,బురహాన్ పురం, గుండెపుడి గ్రామాల్లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆయా గ్రామాల్లోని పలువురు రేషన్ కార్డు దారులకు వారి కార్డుకు కేటాయించిన బియ్యాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అంబానీలను,అదానీలకు కుబేరులను చేస్తుంటే ఇక్కడ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తోందన్నారు.కాంగ్రెస్ ఎప్పటికి పేద,బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమన్నారు.గత బీఆర్ఎస్ నాయకులు కుటుంబ పాలన పేరుతో రూ.18వేల కోట్లతో ఉన్న రాష్ట్రాన్ని పాలించి ప్రజలు ఓడించే సమయానికి రూ.8లక్షల కోట్ల అప్పులు వడ్డీలతో కలిపి చేసి పోయారన్నారు.ఈ భారం కూడా వారు తెలంగాణ ప్రజలపైనే మోపి రాష్ట్రాన్ని మరింత అగాధంలోకి నెట్టారన్నారు.రాష్ట్రం అంతా అప్పుల ఊబిలో ఉన్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై ధరల పెంపు అనే భారం మోపకుండా మహిళలకు ఉచిత బస్సు, రూ.500లకే సిలిండర్, 200ల యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తూ ఏడాదిలో సగటు మధ్య,పేద కుటుంబాలకు సుమారు రూ.20వేల వరకు ఆదా చేయిస్తోందన్నారు.గత పాలకుల మాదిరిగా రిజిస్ట్రేషన్లు,నిత్యవసరాలు, పెట్రోలు,డిజీల్,స్టాంప్స్, పన్నులు,కరెంటు బిల్లులు వంటివి పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టిందని కానీ తాము అధికారంలోకి వచ్చాకా అవేవి పెంచకుండా అప్పుల భారం ప్రజలపై పడకుండా పేద ధనికా తేడా లేని ఆర్థిక సమానత్వం తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

**గత పాలకులది కుటుంబ పాలన.. కాంగ్రెస్ ది ప్రజాపాలన..**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్,కేటీఆర్, హరిష్ రావు,కవిత,సంతోష్ రావులు మాత్రమే లబ్ధి పొందారని,పేదల మరింత పేదరికంలోకి నెట్టివేయబడ్డారని ఆరోపించారు.అంతే కాకుండా నాడు టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు చందాలపై నడిపారని,కానీ ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.1200కోట్లు ఉన్నాయని, అందంతా ప్రజల సొమ్ము కాదా ఒక్కసారి తెలంగాణ ప్రజానీకం గుర్తించాలన్నారు. కేసీఆర్ తిన్నా..రైతు బంధు ఇచ్చాడు అనే వారు ఒకసారి పునరాలోచన చేసుకోవాలని, ప్రతి ఏటా వందల ఎకరాలు ఉన్న రైతులకు రైతు బంధు వేసి వారిని కోటీశ్వరులు చేశారన్నారు.గుట్టలకు,బీడు భూములకు,రోడ్లకు సైతం గత పాలనలో రైతు బంధు వేశారని కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో సన్నకారు రైతులకు మాత్రమే రైతు భరోసా వేసి పథకంలో పారదర్శకత వహిస్తున్నామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికి ఒక్కొక్కటిగా రైతులకు అందిస్తామని, తనకు కూడా రైతు భరోసా పడలేదని,ఆర్థిక వెసులుబాటు చేసుకుంటు అందరికి వేస్తున్నామని రైతు అర్థం చేసుకోవాలన్నారు.

**ప్రజల లబ్ధి చేరకుండా చేస్తున్నారు..**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు వాటిని అడ్డుకునేందుకు విశ్వశక్తులు ఒడ్డుతున్నాయన్నారు. ప్రజల్లో లేని అపోహలు సృష్టిస్తూ ప్రభుత్వాన్ని అస్తిరపరిచే కుట్రలు చేస్తున్నారని,ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలోని సాధరణ రైతాంగానికి,పేద బడుగు బలహీన వర్గాలకు మేలు జరగకూడదని బీఆర్ఎస్ మోకాలడ్డుతున్నారన్నారు. తెలంగాణ యువతకు ఇప్పటికే 55వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని,రానున్న రోజుల్లో మరిన్ని అందిస్తామన్నారు.ఐటీ సెక్టార్ ను మరింత బలోపేతం చేసి ఉపాధి పెంచి వేల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రయత్నిస్తుంటే అమాయక స్టూడెంట్స్ ను రెచ్చగొట్టి పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు.ప్రజలు అన్ని గమనించి ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**మూడు గ్రామాలకు 18నెలల్లో..**

తానంచర్ల, బురహాన్ పురం, గుండెపుడి గ్రామాల రైతులకు సుమారు రూ.22కోట్ల లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. తానంచర్ల రెవెన్యూ పరిధిలోని 703 మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 6.09కోట్లు,రైతు భరోసా కింద 1773మంది రైతులకు రూ.17లక్షలు,అదే విధంగా గ్రామ అభివృద్ధికి రూ.54 లక్షల పనులు చేయించటం జరిగిందన్నారు.బురహాన్ పురం గ్రామంలో 162 మంది రైతులకు రూ.13.83కోట్ల రుణ మాఫీ,రైతు భరోసా 378మంది రైతులకు రూ.34లక్షలు, ప్రమాదవశాత్తు చనిపోయిన ఇద్దరు రైతులకు రూ.10లక్షలు రైతు భీమా అందించగా మరో చనిపోయిన రైతు కుటుంబానికి రూ.5లక్షలు అందించాల్సిఉందన్నారు. గుండెపుడి గ్రామంలో రైతు భరోసా 1005మందికి రూ.84లక్షలు,రుణమాఫీ కింద 243మంది రైతులకు రూ.2.36కోట్లు,అంతే కాకుండా గ్రామంలో అభివృద్ధి పనులకు సుమారు రూ.40లక్షల కేటాయించినమన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీను, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి,రామసహాయం పురుషోత్తమ రెడ్డి, పానుగోతు రాంలాల్, గంధసిరి అంబరీష,షేక్ అఫ్జల్,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, తానంచర్ల నాయకులు కందిబండ ప్రసాద్, రామసహాయం శశినందన్ రెడి,పాశం నరేష్ రెడ్డి, తేజావత్ నెహ్రు నాయక్, గుగులోతు రమేష్,శ్రావణ్ రెడ్డి,పాశం సుధాకర్ రెడ్డి, రావుల వెంకట్ రెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి,గుండెపుడి నాయకులు మాజీ ఎంపీటీసీ సురబోయిన ఉప్పలయ్య, గడ్డం వెంకట్ రెడ్డి,గడ్డం దామోదర్ రెడ్డి,ప్రత్యేక అధికారి కిరణ్,తహసీల్దార్ సైదులు,ఆర్ఐ శరత్ చంద్ర, ఎంపీడీవో విజయ,మిషన్ భగీరథ డీఈ స్వామిదాసు, విద్యుత్ ఏడీఈ అజయ్, ఏఈ పావని,పీఆర్ ఏఈ అజయ్,ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది..



**ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.**
**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కాసాగాని రాజకుమార్..**



పరకాల రూరల్ ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేసేది తక్కువ చెప్పుకునేది ఎక్కువగా ఉందని కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ యోజన పథకం ద్వారా అందరికీ ఆహారం పౌష్టిగా సమాజం లో భాగంగాప్రతి పేదవాడికి కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వ సహకారాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకంలో భాగంగా ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పథకంలో 5 కిలోల బియ్యం కేంద్రప్రభుత్వం 1 కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నదని మొత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది అనే విధంగా ప్రచారాలు చేసుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రాజకుమార్ అన్నారు . గురువారం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది అలాగే ప్రజలకు సన్నబియ్యం ఎవరు ఇస్తున్నారో తెలియచేస్తూ సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

కరోనా సమయం నుండి 2028 వరకు కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా ప్రతి వ్యక్తికి 5 కిలోలు ఉచితంగా ఇస్తుంది దీనికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక వ్యక్తికి ఒక కిలో ఇస్తూ మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది అందుకోసమే లబ్ధిదారులకు తెలియజేసే విధంగా రేషన్ షాప్ వద్ద నరేంద్రమోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ప్రతి రేషన్ షాప్ డీలర్లు రేషన్ షాప్ ల వద్ద ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్ రెడ్డి ,62 వ బూత్ అధ్యక్షులు తండ కుమారస్వామి,శెక్తి కేంద్ర ఇంచార్జి ఎదునూరి లింగయ్య , మాజీ సర్పంచ్ చిర్ర చక్ర పాణి , బీజేవైఎం నాయకులు కాసగాని సాయి కుమార్, ప్రమోద్ కుమార్, తడుక సురేష్, వి ఎన్ రెడ్డి మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు లాభదాయక పంట వేయాలి

**- ఉద్యాన పంటలతో మేలు**

**- జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి జీనుగు మరియన్న**





మరిపెడ,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్(సూర్య):బోరు బావుల కింద సాగు చేస్తున్న రైతులు ఉద్యాన పంటలు వేసుకోవాలని,ఆయిల్ పామ్,పండ్ల తోటలు,కూరగాయలు, పూలు,మల్బరీ,పలు రకాల ఉద్యాన పంటలు సాగుతో రైతులకు మేలు చేకూతోందని జిల్లా హార్టికల్చర్,సెరికల్చర్ అధికారి జీనుగు మరియన్న సూచించారు.గురువారం ఆయన మరిపెడ మండలంలోని పలు గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్,మామిడి, జామ,నిమ్మ,పనస,సపోట, కూరగాయలు,పూలు తదితర ఉద్యాన పంటల సాగు ను పరిశీలించి మాట్లాడారు.పలు మేలైన యాజమాన్య పద్ధతులు తెలిపినారు.వేసవి లో షేడ్ నెట్లు ల లో కూరగాయల సాగు,పూల సాగు వలన ఆదాయం పొందవచ్చు. సేంద్రియ పద్ధతులు పాటించాలి అని తెలిపినారు. మామిడి,జామ లో ఫ్రూట్ బాగింగ్,ఆయిల్ పామ్ తోటలో నల్ల కొమ్ము పురుగు నివారణ,వేసవి లో పంట ల సాగు లో పలు మెళకువలను పాటించాలని సూచించారు. ఈ సందర్భనలో రైతులు నరహరి,నగేష్,బాలజీ, ఆయిల్ ఫెడ్ అధికారి అఖిల్, బిందు సేద్య అధికారి ఎల్లయ్యా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో గూడూరు మండల కేంద్రంలోని బద్రు తండ నివాసి ధరావత్ జామల. కు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి.జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. ధరావత్ కిషన్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్. మాజీ వార్డు మెంబర్ వాంకుడోత్ శ్రీను. మాజీ వార్డు మెంబర్ వాంకుడోత్ రవి. వాంకుడోత్ సోమన్న. వాంకుడోత్ కిషన్. వాంకుడోత్ రంజిత్. వాంకుడోత్ శ్రీనివాస్. వాంకుడోత్ అఖిల్. వాంకుడోత్ ఏరియా. వాంకుడోత్ బద్రి. వాంకుడోత్ గోలియా. వాంకుడోత్ బాలు. వాంకుడోత్ శ్రీనివాస్. లింగన్న బడియా మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే అధికారులు..

**- వేసవి సమస్యలు స్వయంగా నోట్..**

**- క్షేత్రస్థాయిలోనే అధికారులకు ఎండాస్**

**- పాలనలో డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ మార్క్**



మరిపెడ,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్(సూర్య):బంపర్ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు పని చేయాలని,వారికి వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అధికారులను క్షేత్ర స్థాయిలో పరుగులు పెట్టిస్తున్నారు. గురువారం పలు ప్రభుత్వ కార్యక్రమాలపై మరిపెడ మండలంలోని తానంచర్ల, బురహాన్ పురం,గుండెపుడి గ్రామాలకు హాజరైన ఆయన పాలనతో తనదైన మార్క్ చూపిస్తున్నారు.సదరు కార్యక్రమానికి సంబంధించిన అధికారులనే మాత్రమే కాకుండా అన్ని శాఖల అధికారులను కార్యక్రమానికి పిలిపించారు.అక్కడే ప్రజా క్షేత్రంలో కార్యక్రమం ముగిసిన వెంటనే ఆయా గ్రామాల్లోని ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వెంటనే తానే స్వయంగా తన డైరీలో నోట్ చేసుకోవటంతో పాటుగా సదరు శాఖ అధికారులకు పనిని పూర్తి చేయాల్సిందిగా ఎండాస్ చేసి ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో అన్నది కూడా ఫిర్యాదు చేసిన ప్రజలకు హామి ఇప్పించారు.ఆయా గ్రామాల్లో వేసవిలో ఎలాంటి మిషన్ భగీరథ,కరెంటు సమస్యలపై ఆరా తీశారు. వెంటనే అక్కడే ఉన్న మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులకు సదరు సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.ఉపాధి హామీ పనులకు సంబంధించి గుండెపుడి గ్రామస్థులు చేసిన ఫిర్యాదులపై స్పందిస్తూ వెంటనే వాటిని పరిష్కరించి పని చేసిన వారిక నగదు జమ అయ్యేలా చూడాలని ఫిల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.ఆయా గ్రామాల్లో రైతు రుణ మాఫీ, రైతు భరోసాపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృతి చేశారు.ఈ దీంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజల్లోకే అధికారులను పిలిపించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించటంపై ఎమ్మెల్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వాంకుడోత్ కొమ్మాల నాయక్



గూడూరు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోనివాంకుడోత్ బాలు. పద్మ ల కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. ధరావత్ కిషన్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్. మాజీ వార్డు మెంబర్ వాంకుడోత్ శ్రీను. మాజీ వార్డు మెంబర్ వాంకుడోత్ రవి. వాంకుడోత్ సోమన్న. వాంకుడోత్ కిషన్. వాంకుడోత్ రంజిత్. వాంకుడోత్ శ్రీనివాస్. వాంకుడోత్ అఖిల్. వాంకుడోత్ ఏరియా. వాంకుడోత్ బద్రి. వాంకుడోత్ గోలియా. వాంకుడోత్ బాలు. వాంకుడోత్ శ్రీనివాస్. లింగన్న బడియా మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి




**మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్**

పాలకుర్తి ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య) ఈనెల 27న ఎలక పూర్తిలో జరిగే రజతోత్సవ సభకు పాలకుర్తి మండలం నుంచి బి.ఆర్.ఎస్ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పాలకుర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 15 నెలలైనా వాటిని అమలు చేయడం లేదన్నారు. అందుకే రేవంత్ సర్కార్ పై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను భయపడే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవడం లేదని ఆరోపించారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు తిరగ లేని పరిస్థితుల్లో ఉన్నారని స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్కు బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. పాలకుర్తి మండలం నుంచి టిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి ఈ సభను విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాసరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, వైస్ మాజీ ఎంపీపీ దారా శారద శంకరయ్య, మాజీ సర్పంచులు నకీర్త యాకయ్య, ఇమ్మడి ప్రకాష్, కత్తి సైదులు,మండల నాయకులు వీరమనేని సోమేశ్వరరావు, పోశాల వెంకన్న, భానోత్ మహేందర్ నాయక్, కటారి పాపారావు, దొంతమల్ల గణేష్, గర్వందుల మల్లేష్,తాడెం రవి, జంపాల అంజయ్య, కారుపోతుల వెంకటయ్య, మామిండ్ల శోభన్ బాబు, బేజాడి సురేష్, కమ్మగాని మధు, గర్వందుల మధు, కమ్మగాని వెంకటేశ్వర్లు, ఎడవెల్లి రమేష్ రాజా, కర్రే రవీందర్, ఉపేందర్, వాసు నాయక్ మరియు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**-అసలైన తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలి**

**-తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న**



పాలకుర్తి ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య)ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని అసలైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారిని ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల అధ్యక్షులు పన్నీరు యాకన్న అన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు 250 గజాల ప్లాటు ఇచ్చి వారిని గౌరవిస్తామని స్వయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు, కానీ 16 నెలల కాలం గడుస్తున్న ఎలాంటి స్పష్టతా ఇవ్వకుండా ఉద్యమకారులను విస్మరించడం సబబు కాదని తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం జూన్ 2 లోపు ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం వేడుకలుగా నిర్వహించాలని లేని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అసలైన ఉద్యమకారులను గుర్తించాలని అనే ప్రత్యేకంగా కోరారు. ఆనాడు అన్ని పార్టీల నాయకులు ఒకే గొడుగు మీదికి గా వచ్చి జేఏసీగా ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఐక్య జేఏసీ మండల నాయకులు రాపోలు రాంబాబు,బొగ్గారపు నాగరాజు, యతిపతి శ్రీకాంత్,గజ్జి సంతోష్ కుమార్,కొత్తకొండ వాసు,కమ్మగాని వెంకటేశ్వర్లు,టప్పు కిరణ్,కమ్మగాని (చుక్క) వెంకన్న,గాంధారి నాగన్న,సోమన్న,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బమ్మెర గ్రామస్తుల ఆర్థిక సహాయం



పాలకుర్తి ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో బెల్లంకొండ సోమయ్య దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్ తో అకాల మరణం పొందడం జరిగింది. వారి కుటుంబానికి బమ్మెర గ్రామానికి చెందిన పెంతల అశోక్ ఆధ్వర్యంలో యువకులు మరియు వారి సన్నిహితులు మిత్రులు కుల బాంధవులు అలాగే పుర ప్రముఖులు అందరూ కలిసి బెల్లంకొండ సోమయ్య కుటుంబానికి 56వేల 522 వందల రూపాయలు మరియు 1 క్వింట 60 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఇలా ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషకరమని బమ్మెర గ్రామస్తులు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పెంతల అశోక్, బత్తిని నరేష్, జంపాల రాజు, బత్తిని సొమ్మల్లు, కళ్లెం నరసింహులు, బత్తిని పరిసరాములు (ఫీల్డ్ ),బత్తిని మదన్,జున్ను సంపత్, దేవసాని నరేష్, బత్తిని కిరణ్, బత్తిని అనిల్, పందిబోయిన సురేష్, జనగాం సంతోష్, నీరటి శ్రీను, పూజారి ఎల్ల గౌడ్ మరియు కుటుంబ సభ్యులు బెల్లంకొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, బెల్లంకొండ సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత



**- జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి**

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి**

**- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర**

మరిపెడ,ఏప్రిల్ 03,మేజర్ న్యూస్(సూర్య):భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శంగానిలిచిన గొప్ప రాజ్యాంగమని,దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్ అన్నారు.ఏఐసిసి పిలుపులో భాగంగా ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వారు మరిపెడ మండలం తానంచర్ల రెవెన్యూ పరిధిలోని అజ్మీరా తండ, కోట్యాతండా,వాల్యాతండా గ్రామ పంచాయితీల పరిధిలోని దక్కతండా, అజ్మీరాతండా, అర్లగడ్డతండా,చౌలతండా, కోట్యాతండా,వాల్యాతండా గ్రామాలలో జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మాగాంధీ,బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలను చేత బూని జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలు,ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యాత్ర ప్రాముఖ్యతనువివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం నేడు విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తూ బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన అని సాగిస్తున్నదని,రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యం వ్యవస్థను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయల్సిన పాలకులు నేడు వ్యవస్థను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరస్తున్నారని ఆరోపించారు.దేశ ప్రజలకు సమాన హక్కులు,సమాన న్యాయం కల్పించాలన్నారు. మన దేశ భవిష్యత్తు కోసం జై బాపు,జై భీమ్.జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ప్రజలను,కార్యకర్తలను కోరారు.రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్,నాయకులు శశినందన్ రెడ్డి,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు అజ్మీరా శ్రీను,కోట్యాతండా మాజీ ఉప సర్పంచ్ లింగన్న,వాంకుడోత్ రవి నాయక్, శంకర్,రాజారాం నాయక్, సోమన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వల్మిడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈనెల 06న జరగబోయే శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం ఆలయ పరిసరాల్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వల్మిడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ప్రతి ఏడాది వేలాది మంది భక్తులను ఆకర్షించే పవిత్ర ఉత్సవం.ఈ వేడుకలు భక్తులంతా భద్రంగా, ఆధ్యాత్మికంగా అనుభవించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేపడుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పరిసరాల్లో శుభ్రత, తాగునీరు, శాశ్వత టెంట్ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి చర్యలు తీసుకోవాలి. పోలీస్ శాఖ భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. ఎండ తాకిడిని దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చూడాలి అని తెలిపారు.అలాగే, అన్నదానం, ప్రసాద విభాగాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో క్యూలైన్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హరికథలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాలి అని పేర్కొన్నారు.వల్మిడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం విశేషంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో డి యస్ వెంకన్న, డీపీవో స్వరూప, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల, తహసీల్దార్ శ్రీనివాస్,ఆలయ ఈవో మోహన్ బాబు, ఎంపీడీఓ రాములు, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, ఒలిమిడి మాజీ ఎంపీటీసీ తాళ్ల సోమనారాయణ,మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారు పోతుల శ్రీనివాస్,పులి గణేష్, వీరమనేని యాకాంతరావు,భూమా రంగయ్య, గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్,ఆలయ ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అవగాహన కార్యక్రమాల్లో వాగ్దేవి పాఠశాలకు సాటిలేరు.

ఇనుగుర్తి,ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాల విద్యార్థులు గురువారం స్థానిక పోస్ట్ ఆఫీస్ ను సందర్శించారు.పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందుతున్నాయి,ఇనుగుర్తిలో పోస్ట్ ఆఫీస్ స్థాపన ఎప్పుడు జరిగింది, పోస్ట్ ఆఫీస్ లో మొత్తం ఎన్ని ఖాతాలు ఉన్నాయి,బాలికలకు,వయో వృద్ధులకు ఎటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయి,డెత్ ఇన్సూరెన్స్ వంటి పలు అంశాలకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అడిగినటువంటి ప్రశ్నలకు పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ రోహిత్ ఉత్సాహంతో చక్కగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ చిన్నప్పటి నుండే విద్యార్థులకు సామాజికపరమైన ఆర్థికపరమైన పొదుపుల గురించి పాఠ్యాంశాలలో ఉన్నటువంటి వాటిని ప్రత్యక్షంగా చూపించి అవి ప్రజల కోసం ఎలా పనిచేస్తాయో తెలియజేయడం మంచిదనే ఉద్దేశంతో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీపీఎం సలీం, ఉపాధ్యాయులు అప్సర,నవ్య,శిరీష,ఫైనాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : వంగర ఎస్ఐ దివ్య



భీమదేవరపల్లి, ఏప్రిల్ 03(మేజర్ న్యూస్ సూర్య): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంగర ఎస్ఐ దివ్య అన్నారు. గురువారం మండలంలోని వంగర గ్రామంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాల సంఖ్య పెరిగిపోతున్నదని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి డెబిట్, క్రెడిట్ కార్డులను అప్డేట్ చేయాలని, బహుమతి వచ్చిందని ప్రాసెసింగ్ ఫీజు కోసం డబ్బులు పంపాలని అడుగుతారని, వారి మాటలు నమ్మవద్దని అన్నారు. ఏటీఎం పిన్ నంబర్లు, ఓటిపిలు ఎవరితోనూ షేర్ చేసుకోవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి సమాచారం అందించాలన్నారు. బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్ళవద్దని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత తదితర అంశాలపై ప్రజలకు వివరించారు.

## చిన్నారులు మేఘన,వర్షిని లను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్..



కేసముద్రం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన గాదగోని వాణి,రమేష్,గాదగోని రవళి,నరేష్ దంపతుల కుమార్తెలు మేఘన,వర్షిని ల నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ వేడుకలు గురువారం నిర్వహించగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి,ఆ దేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లంగా జీవించాలని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,సురేష్ గౌడ్,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



ఇనుగుర్తి, ఏప్రిల్ 03, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ మండలంలోని కోమటిపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావుల మల్లేశం,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టం యాకమూర్తి, ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న,మండల నాయకులు ఉమ్మగాని ప్రభాకర్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య,మాజీ ఎంపీటీసీ కొమ్మనబోయిన భిక్షం,ఎస్కే జానీ మియా,శేరి శ్రీను,అరేందుల వెంకటేశ్వర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొసుల యాకయ్య,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడు దొడ్డి కొమురయ్య



## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. అన్యాయానికి వ్యతిరేకంగా, రైతుల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్వి రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య చూపిన మార్గంలో నడిచి, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తోంది. ముఖ్యంగా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు రైతుల భద్రతకు కల్పించిన అద్భుత సంక్షేమ కార్యక్రమాలు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారి జీవనోపాధిని మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అని పేర్కొన్నారు. అదనంగా, రైతులు అన్నదాతలు. వారికి గౌరవం కల్పించడం మన బాధ్యత. దొడ్డి కొమురయ్య వంటి పోరాట యోధుల త్యాగాల వల్లే ఈ రోజు రైతులు హక్కులు పొందగలుగుతున్నారు. ఈ త్యాగాలను గుర్తుంచుకుని, ప్రతి రైతు సంక్షేమానికి పాటుపడాలని ఆమె అన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తూ, రైతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, బిసి సంఘం రాష్ట్ర నాయకులు పులి గణేష్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ,జడ్పీ మాజీ కోఆప్షన్ ఎండి మదర్, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు హరీష్, ముత్తారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్, గాదెపాక భాస్కర్, బైకాని ఐలేష్ యాదవ్, నల్ల మాస రమేష్, నోముల సతీష్,సీనియర్ నాయకులు, ప్రాంతీయ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు.





## పెద్దవాళ్ళు... పేదవాళ్ళు అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ ఏప్రిల్ 3 (మేజర్ న్యూస్)దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం నారాయగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భరతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాయలు కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు ఉంటాయని తెలిపారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి నియోజకవర్గంలో ఎం పనులు చేశాడో మీ అందరికీ తెలుసని అన్నారు. ఎన్ని ఏళ్ళు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు కాబట్టి నేను ఒక్కొకట్టిగా సమస్యలు పరిష్కరిస్తున్నానని తెలిపారు. ఆయన లాగా నేను పదవులు అమ్ముకోలేదు, పథకాలు అమ్ముకోలేదని నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ప్రతీ గ్రామాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే అహర్నిశలు కృషి చేస్తున్నానని వెల్లడించారు. నీతి నిజాయితీతో పని చేస్తున్నాని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి కలిసి రావాలని కోరారు. వచ్చే ఏడాది లోపు నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయిని దేవాదుల ఎత్తిపోతల పథకం అని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గప్రజల ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని బిజెపి నేతలు అవగాహన లేని తో పత్రిక సమావేశాలు నిర్వహించడాన్ని ఆయన తప్పు పట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నేత బండి సంజయ్ లు అవగాహన లేమితో ప్రజా పంపిణీ వ్యవస్థ ఎలా ఉందో తెలియక మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా దాదాపు 90 లక్షల మంది పాత రేషన్ కార్డు వారికి, నూతనంగా ఇవ్వనున్న 10 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పై సబ్సిడీ భరిస్తుండగా 40 శాతమే కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అంతా తామే ఖర్చు పెడుతున్నామని బిజెపి గూగుల్ ప్రచారం చేస్తుందని దాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల ను కచ్చితంగా అమలు చేసి తీరుతుందని అన్నారు. గత పాలకులు చేసిన అప్పులకు నేడు వడ్డీ డబ్బులు చెల్లిస్తూ కిస్తీలు కడుతున్నామని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 కు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని నేడు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, డీఎస్ఓ కొమురయ్య, ధర్మసాగర్ ఎమ్మార్వో సదానందం, ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే అనిల్ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### వే బ్రిడ్జిల మీద కొనుగోలు చేయొద్దు వ్యవసాయ మార్కెట్లోనే కొనుగోలు చేయాలి

## ఎడ్లబండ్లతో ర్యాలీ



కేసముద్రం, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ (సూర్య): రైతులు విక్రయానికి తెచ్చిన వ్యవసాయ ఉత్పత్తులను వ్యాపారులు మార్కెట్ బయట కొనుగోలు చేసి వే బ్రిడ్జిల మీద తూకం వేయించ వద్దని,మార్కెట్ లోనే కొనుగోలు చేయాలని కోరుతూ.. ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి వ్యవసాయ మార్కెట్ కు ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ..వే బ్రిడ్జిలద్వారా కొనుగోలు చేయడం మూలంగా ఎడ్లబండ్ల హమాలీలు, హమాలీలు,దడువాయిలు ఉపాధి కోల్పోతున్నారని ఇప్పటికైనా వ్యవసాయ మార్కెట్ లోనే కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిచో దశలవారీగా పోరాటాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమం లో 45 ఎడ్ల బండ్లతో పాటు సామ ప్రభాకర్ రెడ్డి,బానోత్ కిషన్,సామ శ్రీనివాస్ రెడ్డి,ఆది లక్ష్మణ్,సామ వెంకన్న,గుగులోతు భీమా నాయక్,వేల్పుల వెంకన్న, ఆంగోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలి మండల ప్రత్యేక అధికారి నుగు మరియన్న

### విద్యార్థుల వసతి గృహాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



నెల్లికుదురు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలనిమండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమశాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు.మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారంగురువారం మండలంలోనివసతి గృహాలను మండలప్రత్యేకఅధికారి మరియన్న పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను పాటించాలని,వసతి గృహాలలోపెరటి తోటలలో కూరగాయలను పెంచాలని అన్నారు.మెనూ ప్రకారంవిద్యార్థులకు నాణ్యమైనఆహారాన్నిఅందివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే రాజు,ఎంపీడీవో బాలరాజు,సంబంధితఅధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలి







### ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు - నివాళులర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల ఏప్రిల్ 03 మేజర్ న్యూస్ (సూర్య):ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దొరలు భూస్వాములు రైతులపై చేస్తున్న దౌర్జన్యానికి ఎదురు నిలిచి భూమి భుక్తి విముక్తి కోసం పోరాడిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కీర్తించారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని అన్యాయంపై పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య తెలంగాణలో దొరలు భూస్వాముల దౌర్జన్యానికి ఎదురు నిలిచి ప్రాణాలు అర్పించారన్నారు. తెలంగాణ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం మహనీయుల స్ఫూర్తితోనే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బాగాల మాలతి రెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న ఎస్సీ ఎస్టీ బీసి సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మండల ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెగిపోయిన చెరువులకు,కుంటలకు తక్షణమే మరమ్మతులు చేయించాలి

### మోపరాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ మోప నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




నెల్లికుదురు ఏప్రిల్ 3 మేజర్ న్యూస్(సూర్య) గతంలో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన చెరువులు కుంటలకు వెంటనే మరమ్మతులు చేయించాలని రాష్ట్ర మోప కార్యదర్శి తోట రమేష్ అన్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనిమోపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులుదుండి అశోక్ ప్రధాన కార్యదర్శి జెట్టి యాకన్నఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్,కస్పు వెంకన్న హాజరై నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ గతంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని రాజులకొత్తపెల్లి,ఆలేరు,రావిరాల,మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు47చెరువులు కుంటలు తెగిపోయాయని,తిరిగి వర్షాకాలం వచ్చే లోపుఎమ్మెల్యే ఎంపీ స్పందించి మరమ్మత్తులు చేయించాలనిఅన్నారు.అధికారులు పట్టనట్టుగా వ్యవహరిస్తేరాష్ట్ర మోపకమిటీ కలెక్టరేట్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమోప జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.